Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒక అణా.

316321

Founder : K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY. 28-4-1945 No, 23

-:జాతకఫలములు:-

జననతేది, జననకాలఘడియలుగాని, ప్రస్తుతవయస్సుతో 2 అరచేతుల ముద్రలు గానిపంపినచో జాతకుని ఆయుర్దాయములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము 5 ప్రశ్నలకుగాని, 1 సం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.

మేనేజరు, శ్రీ ఆంధ్ర జ్యోతిషాలయము, గోపాలపురము.

(వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికి వేవెల్ సూచన

క్రిప్స్ ప్రతిపాదనల అనుసరించి మరో ప్రకటన

నాయకుల విడుదలకు అమెరికా ఆటంకము

లండన్, ఏప్రిల్ 26: వైస్రాయి లార్డు వేవెలు లండనుకువచ్చి సరిగ్గా ఒక మాసం అయింది. కాని ఆయన సంప్రతింపులు సంభాషణలు ఎంతవరకు వచ్చినవో అధికారికంగా ఒక్కమాటకూడా వెల్లడించలేదు. అని డెయిలీవర్కరు పత్రికలో అబ్జర్వరు అనే ఒకరు వ్రాశారు. లార్డు వేవెలువంటి అధికారి ఇక్కడికి వచ్చి మంత్రులతో రాజప్రభుత్వ వచేస్తూ ఈ నెల రోజులుంటే మనసమక్షం ఉండడం చాలా అసాధారణము.

ఇకనుండు జరగబోయే చూడ్రాన్యాయుద్ధమునకు భారతదేశంలో చేయవలసిన సైనిక సన్నాహములను గూర్చి మాట్లాడుటకై వేవెలు వచ్చియున్నాడని కొందరు సూచిస్తున్నారు, కాని, అందుకు జనరలు అకెర్లు కుక్ లేదా లార్డ్ హంటు బాటికను వచ్చినట్లగుకోవాలి. ఆ సందర్భములో రాజకీయ పరిస్థితులను కూడా చర్చించవలసినట్లయితే అదొక చిల్లర విషయమే గాని ప్రధానం కాజాలదు.

భారతీయ నాయకులను బట్టి చూస్తే రాజకీయ ఖైదీలను విడుదలచేసి తద్వారా రాజకీయ ప్రతిష్టంభనమును పరిష్కరించవలెననే సంకల్పంతో మంత్రులతో మాట్లాడుటకు వేవెల్ వచ్చియున్నాడనియు ఆయన నిమిత్తానికి మంత్రులు అడ్డు చెప్పమన్నారనియు తెలుస్తున్నది. పరిష్కారమునకు భారతరాజ్యాంగ కార్యదర్శి అడ్డుతగులుతున్నప్పుడు చేసే సారె ఉపాయము ఏమంటే అవసరానికి లార్డు బిరుదం ప్రసాదించి కామన్సు సభలో అతడు లేకుండా చేసి, ఎగువసభైన లార్డ్సుసభలోనికి పంపించి అవిభంగా పదవి నుంచి తప్పించడమైయున్నది. కనుక ప్రస్తుతం అమెరికా లార్డు బిరుదం యిస్తే ఆయన జ్యేష్ఠ కుమారుడు జాన్ అమెరీ కూడా లార్డు అవుతాడు - కాని, ఇతడు మాతృదేశ క్రోహియైన నాజీ రేడియోలో ప్రసంగించిన ప్రముఖుడు. యుద్ధానంతరం యుద్ధాపరాధి ఇతని విచారణ జరగవలసి ఉంది. అరవికి శిక్ష పడితే, తండ్రికి లార్డు బిరుదిచ్చుటకు ఆటంకము లేకపోవు వుండవు.

2 వ పేజీ చూడుడు

నాజీనాయకుల్లు ప్రాగ్‌కు మార్తారా?

బర్లిన్ పతనమైతే, జర్మనుల కర్తవ్యం

లండన్, ఏప్రిలు 23: జర్మనీ రాజధాని బర్లిన్ పతనమైతే, నెం రాజధాని ప్రాగ్ నుండి యుద్ధం సాగించడానికి నాజీ నాయకులు ఎత్తుమానం వేస్తున్నారని రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. ఇప్పటికే చిక్కిపోని రక్షణ శ్రేణి ప్రాగ్ ప్రాంతశ్రేణి మాత్రమే. ప్రాగ్ ప్రాంతాన్ని మూడు జర్మన్ సైన్యాలు కాపాడుతున్నవి. ఈ శ్రేణి నిడివి 80 మైళ్లు.

తూర్పు దిక్కుగా రష్యనులు నగరానికి 200 మైళ్ల దూరంలోని ఒడెరా పట్టణంవద్దను, ఆగ్నేయంగా 120 మైళ్ల లోనూ వున్నారు. పశ్చిమ దిశనుంచి పురోగమిస్తున్న జనరల్ పాటన్ సేనలకు, ప్రాగ్ నగరానికి మధ్య దూరం 80 మైళ్లు మాత్రమే.

నాజీనాయకుల్ల భార్యల ప్రయత్నం

లండన్, ఏప్రిల్ 23: 'కాన్‌స్టాన్స్ సరస్సు' మధ్యనున్న రీష్లా దీవినుంచి ఒక బోటు నిన్న సాయంత్రం స్విట్జర్లాండ్ వైపునవున్న ఎల్మాంటి జెట్టీకి వచ్చింది. ఫర్‌కోటు వేసుకున్న ఒక జర్మన్ స్త్రీ, ఆమెతో 12 ఏండ్లకు ప్రవాడో కడూ దిగారు అని 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' విలేఖరి ఫ్రెడరిక్ గ్లీనర్ కబురుచేశాడు.

దీనను స్విట్జర్లాండ్‌లోకి పోనివ్వవలసిందని ఆ స్త్రీ పరిహార్దు కాపలావాళ్ళను గడ్డించి అడిగినట్లు. తానూ, పిల్లడూ బియన్నాలనుంచి వస్తున్నట్లు ఆమె చెప్పింది. కాని కాపలావాళ్ళు వీళ్లేదన్నారు.

ఆ స్త్రీ రిబ్బన్‌ట్రాప్ భార్య.

కాన్‌స్టాన్స్ సరస్సులోని మీర్స్ బర్గులో ఉన్న ఒక విలాసభవనంలో గ్లోరింగ్, గోబెల్స్, హిమ్మలర్ భార్యలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఫ్రిస్కో సభనుంచి ఉపసంహరించుకొన రష్యా నిర్ణయం?

మోలటోవ్ బెదరింపు

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 27: సంయుక్త అధ్యక్షత సూచనను మిగతా రాజ్యాల ప్రతినిధులు నిరాకరించి నట్లయితే, 'శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశ కర్తలలో ఒకటిగా వుండడానికి రష్యా ఇష్టపడదనీ, ఆపదవినుంచి విరమిస్తుందనీ మోలటోవ్ నేటి సమావేశంలో బెదిరించాడు.

స్టెట్టిన్ బ్రినోపట్టణాలపతనం

లండన్, ఏప్రిల్ 26: సోవియెట్ సేనలు కొన్ని బర్లిన్‌నగరం మధ్యకు చేరినవి. నాజీరాజధాని ఛిన్నాభిన్నమై పోతున్నది. నగరాన్ని ఘనుపటలం ఆవరించింది. శరవేగంతో అదనపు సోవియెట్ బలాలు వచ్చి చేరుతున్నవి.

స్ప్రీనదిని బాటిన సోవియెట్ సేనలు జర్మోనిట్జ్ వంతెన స్టేషన్ను సమీపించినవని హాంబర్గు రేడియో ప్రకటిస్తున్నది. జర్మోనిట్జ్‌వంతెన "ఇంపీరియల్ కాలిల్"కు ఎన్నో వందలగజాలుమారం లేదు. ఈ కాజిల్ తర్వాతవచ్చేది అంటర్ డెన్ లిండెన్ మంపలం.

బర్లిన్ యుద్ధంలో ఉభయపక్షాలూ అదనపు సేనలను ప్రయోగిస్తున్నట్లు జర్మన్ హైకమాండ్ ప్రకటన తెలుపుచున్నది. జర్మనీరక్షణకూ, తత్రాపి యూరప్‌ఖండ రక్షణకూ బర్లిన్ అతి ప్రధానమైన స్థానమనీ, బర్లిన్ దక్షిణదిగంలో జైస్ నార్డ్, స్టీగ్లిట్జ్, టెంపుల్‌హాఫ్ విమానాశ్రయంవద్ద యుద్ధం జరుగుతున్నదనీకూడా ఇదే ప్రకటన తెలియజేస్తున్నది.

స్ప్రీనది దక్షిణపు ఒడ్డున పురోగమిస్తున్న రష్యన్ బలాలు గోర్లిట్జర్ బాన్‌హాఫ్ అనే స్థానాన్ని చేరినవని సోవియట్ ప్రకటన. ఇది రహదార్ల కూడలి.

డ్రెస్డెన్ సమీపాన బాట్జెన్‌వద్ద జర్మనులు భయంకరమైనవిగా దాడి ప్రారంభించారు. ఇక జర్మనుల ఆయుధసుట్టడి కావచ్చు. డ్రెస్డెన్‌వద్ద రష్యన్ సైనిక బలాన్ని తగ్గించాలనీ, ప్రాగ్‌పై విజృంభణను అరికట్టాలనీ జర్మనులు ఈ కొత్త ఎదురుదాడికి ఉపక్రమించి వుంటారు.

రష్యన్ సేనలు మొరావియా రాజధాని బ్రూనోను వశపరుచుకున్నవని మార్నింగ్ స్టార్ పత్రిక ప్రకటన. దీని పతనంవల్ల చెక్ రాజధాని ప్రాగ్‌కు కూడా ఆగ్నేయదిక్కుగా ప్రమాదం హెచ్చింది.

బాల్టిక్ తీరంలోని ప్రధానమైన జర్మన్ రేవు స్టెట్టిన్ పతనమైంది' దీన్ని పట్టుకున్న రష్యన్ సేనలు ఓడర్ నది పడమటి ఒడ్డు రక్షణలను ఛేదించి, 18 మైళ్లు ముందుకు పోగలిగినవి. స్టెట్టిన్‌నగరం పొమెరేనియా రాజధాని; పెద్ద రేవుపట్టణం. దీనితోపాటు గాన్, పెంకుం, స్వైట్, కాసికో అనే పట్టణాలుకూడా రష్యనుల చేజిక్కినవి.

బర్లిన్ పరిసరాలలోని ఛాలెం, గాట్లెన్‌స్టాట్, సీమెన్‌స్టాట్, గార్లిట్జ్ మండలాలు రష్యనులవశమైనవి. బర్లిన్‌కు ఈశాన్యంగా ఫెనో, ఫెనోఫర్ట్, మేరీన్ వెర్డర్ అనే పట్టణాలుకూడా పతనమైనవి. ఫ్రాంక్‌ఫర్టుకు పశ్చిమ, వాయవ్యదిశలగా వున్న మునిగ్స్‌వుస్టర్ హేసెన్, స్టార్గార్డ్ పెస్కాలు రష్యనుల వశమైనవి.

"హిట్లర్ బర్లిన్‌లోనే వున్నాడు"

లండన్, ఏప్రిల్ 26: యుద్ధం జయప్రదంగా ముగిసేవరకూ నాజీ నియంత హిట్లర్ బర్లిన్ నగరంలోనే వుంటాడని హాంబర్గు రేడియో ఈరోజు ప్రకటించింది.

రైష్ రాజధానికై జరుగుతున్న భీకర యుద్ధంలో విజయం తమదేనని నాజీసేనలు ఇప్పటికీ లేనిపోని ఆశలు పెట్టుకుంటున్నవి.

బలీయమైన అదనపు నాజీసేనలు బర్లిన్‌కు వస్తున్నట్లు డా॥ గోబెల్స్ ఇంకా ప్రకటిస్తునే వున్నారు.

"ధీరచిత్తంతో, సిద్ధహస్తంతో" హిట్లర్ బర్లిన్‌నగరాన్ని ఇప్పటికీ స్వయంగా రక్షిస్తున్నాడనికూడా గోబెల్స్ తెలుపుతున్నాడు.

నగరంలోని సివిల్ పోలీసులందరూ జర్మన్ మిలిటరీలో చేరి రాజధానిని రక్షిస్తున్నారు.

బర్లిన్‌లోనే వుంటే--

మాస్కో, ఏప్రిల్ 26: హిట్లరు ఇప్పటికీ బర్లిన్ నగరంలోనే వుంటే పారిపోవడం అంత సులభం కాదు. రష్యను విమానాలు నగరమంతటిపైనా విహరిస్తున్నవి. జర్మన్ విమానం ఏదీ పైకెగిరి రష్యను చక్రబంధం నుంచి తప్పించుకోడానికై పిల్లదట.

అమెరికి ఖాన్ సాహెబ్ జవాబు

"యుద్ధకృషికి తోడ్పడతానని గవర్నర్‌కు ఎలాంటి వాగ్దానమూ ఇచ్చియుండలేదు"

పెషావరు, ఏప్రిల్ 26: "యుద్ధకృషికి తోడ్పడెదనని నేను గవర్నరుకు యెట్టివాగ్దానమూ గావించియుండలేదు. ఇట్టివాగ్దానము చేయనలెనని వారు కోరనూ లేదు." అని సరిహద్దు రాష్ట్ర ప్రధాని డా॥ ఖాన్‌సాహెబుగారు నే డిచట తెలిపారు.

సరిహద్దురాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వము అధికారము స్వీకరించెనని, యుద్ధకృషి కదితోడ్పడుచుండెననీ పార్లమెంటులో ఎమెరీ అన్న మాటలు చెప్పగా డా॥ ఖాన్‌సాహెబు 'తాను చెప్పిన సమాటల అర్థమేమో ఎమెరీగారే స్పష్టీకరించెదరుగాక!' అని వారు సమాధానం చెప్పారు. (అ. ప్రె.)

సంస్థానాధిపతుల సభ

బొంబాయి, ఏప్రిల్ 27: మే 1, 2 తేదీలలో చాల మంది సంస్థానాధీశులు, మంత్రులను యిప్పటికోట్టి సభ యొకటి బొంబాయిలో జరుపుతారు. రాజకీయ పరిష్కారము జరిగే దెసల సంస్థానాధిపతులు ఏమి చేయవలసింది. ఆ లోచిస్తారు. ఈ సభ సచేంద్ర మండలి యూజ మాన్యమున జరుగదు. (అ. ప్రె.)

శాంతిభద్రతల రక్షింప ప్రపంచవ్యవస్థ నిర్మాణం

శాన్‌ఫ్రాన్సిస్కో సభ కర్తవ్య బాధ్యతలు

అగ్రరాజ్య విదేశాంగమంత్రుల వివరణ

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 26:— జర్మనీ జపాన్‌లను ఓడించడమువల్ల కలిగే రాజకీయ సమస్యలను ప్రపంచ భద్రతా సంస్థ నిర్మాణముతో మిళితం చేసి క్లిష్ట మైనర్వవలదని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి స్టెట్టిన్నియస్ సంయుక్త రాజ్యముల సభలో హెచ్చరించినారు.

జర్మనీ పతనము సమీపించినదనీ, అందువల్ల కూడా వీలైనంతత్వరలో ప్రపంచ సంస్థను నెలకొల్పుట అవసరం, ఆవశ్యకం అని కూడా వీరు చెప్పినారు. విజయమునకే గాక విజయానంతరం సుస్థిర శాంతిని, ప్రపంచ భద్రతను స్థాపించి కాపాడుటకు, కూడా మిత్రరాజ్యాలు కలిసి గట్టిగా పని చేయవలసి ఉన్నదనీ, ఇందు విషయమై ఇది వరకు ఏ దేశములూ ప్రారంభించని విధముగా ఇప్పుడు మిత్రరాజ్యములు ప్రారంభించినవనీ స్టెట్టిన్నియస్ గారు ప్రకటించినారు.

ఈ సభలో చర్చకు రానున్న ప్రతిపాదనలపై అన్ని దేశములలోనూ నిశిత విమర్శలు జరిగినవనీ, నిర్మాణాత్మకమగు సూచనలు చేయబడినవనీ, ఆఖరికి తయారయ్యే ప్రణాళికలో ఇందు ప్రధానమైనవి అవసరమైనవి చేర్చబడునని తెలిపి, యుద్ధములను నివారించ వలెనంటే గొప్ప సాంఘిక, ఆర్థిక సంపత్తి, ఆయుధ అంగబలములు గల రాజ్యాలు కలసి ఇందుకు పని చేయకపోతే మరో పెద్ద ప్రపంచయుద్ధం ద్వారా తప్ప ఇలాంటి ప్రళయములను నివారింప వీలుగాదన్నారు.

"చిన్న పెద్దరాజ్యములు అన్నీ ఒకరి నొకరు గౌరవించుకుంటూ, ఒకరి స్వాతంత్ర్యమును మరొకరు గుర్తించుకుంటూవుంటే గాని మనం పూనుకొనిన పని ఫలప్రదము కాదు. శాంతి భద్రతలను కాపాడే బాధ్యతలలో భాగస్వాములుగా ఉన్న దేశాలే శాంతి భద్రతలకు సాక్షులవి ఉంటారు. మనకు చేతనయిన విధముగా ప్రపంచ ప్రణాళికను ఏర్పాటు చేద్దాము. పరిపూర్ణంగా లేదనిగానీ, లోపరహితం కాలేదనిగాని ఆమోదించవలసి యున్నది." అంటూ అమెరికా కార్యదర్శి సూచించినారు.

బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి ఈడెన్ గారు ప్రసంగించుచూ సంధిపత్రమును తయారు చేయుటకు సంయుక్త రాజ్య ప్రతినిధులు ఇక్కడ సమావేశము కావడం లేదనిన్నీ జర్మనీ, జపాన్‌లపై పూర్ణ విజయమును సాధించిన తరువాత ప్రపంచ శాంతిని కాపాడుటకు తోడ్పడుటకు ఒక ప్రపంచసంస్థను నెలకొల్పుటకే ఈ సమావేశం జరుగుచున్నదని చెప్పినారు. విస్తృత సౌకర్యాన్ని న్యాయం ధర్మంపై సంబంధములు నేర్పరచుటకు సాధనములను కనుగొనవలెనని లేకపోతే నాగరికతను పూర్తిగా నాశనము చేసేయుటకు మరో ప్రపంచ ప్రళయం అని కార్యదర్శి హెచ్చరించినారు.

"పట్టుదలతో; శక్తికొలది పనిచేయుచుండినే నాలుగువారములలో ప్రణాళికను తయారు చేయడం అసాధ్యం కాదు. గతించిన ఆరుసంవత్సరములలో అనేక లక్షల మంది మానవకోటికి శాంతిస్థాపనకు మరో అవకాశం లభించనందులకు మరణించినారు. వారి త్యాగం వృథా కాకుండా

2 వ పేజీ తరువాయి

ముస్సోలినీ అరెస్టు

రోమ్, ఏప్రిల్ 26: పలాంజా సమీపములో ఇటాలియన్ దేశభక్తదళాలు ముస్సోలినిని ఖైదు చేసినట్లు స్విస్ టెలిగ్రాఫ్ ఏజన్సీ వార్త తెలుపుతూవున్నది.

పండిట్ నెహ్రూ విడుదల బాధ్యత కేంద్రప్రభుత్వానిదే

యు. పి. గవర్నర్ అడ్వయిజర్ అభిప్రాయం

లక్నో, ఏప్రిలు 26: సంయుక్తపరగణాల ప్రభుత్వపు సలహాదారగు సర్ టెసెంటు స్టోరను గారిని ప్రశ్నించగా వారు యిలా చెప్పారు. పండిత జవహర్‌లాలు నెహ్రూగారున్నూ ఆచార్య నరేంద్ర దేవుగారున్నూ కేంద్రప్రభుత్వమువారి ఒద్ద కలోనున్న ఖైదీలు కనుక కేంద్రప్రభుత్వానుమతి లేకుండా వారిని విడుదల చేయుటకు నూకు అధికారంలేదు.

అసెంబ్లీకు నగర కోటలో వాతావరణాలు గడియబడిన సౌకర్యము లెట్టివో గాని అటువంటి సౌకర్యములే ఆహారవిషయములలో వారికిప్పుడు కలుగజేయబడుచున్నవి.

జయప్రకాశనారాయణ గారికి డా॥ రామమనోహర లోహియాగారికిని ఆగ్రా జైలులో సెక్యూరిటీ ఖైదీలకొసంగబడు సౌకర్యము లాసంగబడుచున్నవి. ప్రస్తుతం యీరాష్ట్రంలో 429 మంది సెక్యూరిటీ ఖైదీలున్నారు.

శాన్‌ఫ్రాన్సిస్కో సభలో అలజడి

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిలు 27: ప్రపంచ భద్రతా సమావేశానికి ఎడ్వర్డు స్టెట్టినియస్ ఒక్కడే అధ్యక్షుడుగా వుండకూడదని ఈనాడు జరిగిన నిర్వాహకసంఘ సమావేశంలో సోవియటు విదేశాంగమంత్రి మోలటోవ్ ప్రసంగించి, మిగతా సభ్యులందరినీ ఆశ్చర్యానికిలోనుచేశాడు.

సభా కార్యక్రమాన్ని ఉపక్రమించబోయేముందు బ్రిటిషు విదేశాంగమంత్రి లేని సమావేశానికి ఎడ్వర్డ్ స్టెట్టినియస్ అధ్యక్షుడుగా వుండరాదని మామూలు ధోరణిలో ప్రతిపాదించారు.

ఒకే ఒకరు అధ్యక్షులుగా వుండకూడదనీ, నాల్గు రాజ్యాల ప్రతినిధులు ఒకరి తర్వాత ఒకరుగా అధ్యక్షులు వహించాలనీ మోలటోవ్ ఎదురు ప్రతిపాదన చేశాడు.

కార్యవర్గ నిర్వాహకవర్గ సమావేశాలకు ఎడ్వర్డు స్టెట్టినియస్‌కు అధ్యక్షునిగా వుంచి, మిగతా సమావేశాలకు సభ్యులని ఎన్నుకోవడం బాగా వుంటుందనడంతో అన్నాడు. ఒక్క మోలటోవ్ తప్ప మిగిత ప్రతినిధులందరూ ఈనెన్ ప్రతిపాదనను ఆమోదించారు.

అంటే సలుపుకు ప్రధాన ప్రతినిధులు నుకొక కలిగిపోయినట్లైనది. అప్పుడు మిగతా ప్రతినిధులకు ఏమీచేయలేక లోగిలేదు. కొన్ని నిమిషాలైన తర్వాత, నల్గురు ప్రముఖ ప్రతినిధులు తిరిగి చర్చాగారికి వచ్చారు. వచ్చినవెంటనే మోలటోవ్ తమ సమస్య పరిష్కారంకాలేదు కనుక బర్లులుకొట్టినట్లు చెప్పాడు.

సమావేశం వాయిదా వేయవలసిందనే ప్రతిపాదనను మోలటోవ్ బలపరచడంతో నూరికొంత అలజడి కలిగింది. తీరుకలో పది సభ్యులు లేవగానే, మోలటోవ్ పత్రికా ప్రతినిధులుగా జరపడానికి తన హోటలుకు వెళ్లాడు.

గోరింగ్‌కు గుండెజబ్బు!

విమానశాఖామంత్రిపదవీ విరమణ

లండన్, ఏప్రిల్ 26: జర్మన్ విమాన శాఖామంత్రి పదవినుంచి విరమించడానికి అనుమతి ఇవ్వవలసిందని గోరింగు హిట్లరును కోరాడనీ, అందుకు హిట్లరు అంగీకరించాడనీ ప్రకటిస్తూ తీవ్ర హృద్రోగంతో బాధపడుతున్నందున, గోరింగు ఈ విధంగా కోరాడని జర్మను రేడియో తెలుపుతున్నది. మార్నింగ్ హెరాల్డ్ గోరింగు హృద్రోగంతో బాధపడుతున్నాడనే వార్తను హాంబర్గు రేడియో కూడా ప్రకటిస్తున్నది.

జర్మనీ సర్వబలసంపదతో పోరాడవలసిన ఆరోగ్యం ఏర్పడింది కనుకను ఇప్పటిదాక అట్టి బాధ్యతలను నిర్వహించడానికి శక్తిచాలనందునను గోరింగ్ ఉద్యోగవిరామాన్ని అర్థించవలసివచ్చిందట.

కల్నల్ జనరల్ రిట్టర్ ఫ్రాంక్ గైకను గోరింగు స్థానంలో హిట్లర్ నియమించాడు. గైకుకు ఫీల్డుమార్షల్ బిరుదము కూడా ప్రసాదించాడు.

రిట్టర్ ఫాన్ గైకు నయస్సు 53 సం॥ వత్సరాలు. జర్మన్ విమాన శాఖలోని సీనియర్ ఉద్యోగులలో ఒకడు. రష్యన్ రంగంలో విమానదళాధిపతిగ పనిచేస్తుండేవాడు.

జర్మన్ భూభాగంపైకి శత్రువిమానాలు రాజాలవని ప్రగల్భాలు కొట్టినప్రముఖుడు! గత యుద్ధాంతంనుంచీ జర్మన్ విమానశాఖతో ఇతనికి సంబంధం వున్నది. 1941లో స్వయంగా లండన్‌పై బ్రహ్మాండమైన విమానదాడులను సాగించాడు.

ది యునైటెడ్

కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు:

2, రాయల్ యెక్ ఛేంజి ప్లేస్, కలకత్తా.

అనుమతిపొందిన మూలధనము	...	రు. 4 కోట్లు
చందావేసిన మూలధనము	...	రు. 3,96,77,200
చెల్లించిన మూలధనము	...	రు. 1,98,38,600
పర్కింగ్ కాపిటల్	...	రు. 20 కోట్లు

పరిపాలకవర్గము:

శ్రీ జి. డి. బిర్లా, (చేర్మన్).
,, ఎం. ఏ. ఇస్పహాని (వైస్ చేర్మన్).
,, అనంతచరణ్ లా,
,, సర్ ఆదంజి హాజి దావూద్, కేటి.,
,, బెయిక్‌నాథ్ జలాన్,
,, యీశ్వరీప్రసాద్ గోయెంకా,
శ్రీ రమణలాల్ జి. శరయ్య, (వైస్-చేర్మన్)
,, మహాదేవ్ లక్ష్మణ్ దహానుకార్,
,, సర్దార్ చంద్ర మఫత్‌లాల్,
,, మదన్‌మోహన్ ఆర్. రుయా,
,, మోతీలాల్ తపురయ్య.

జనరల్ మేనేజరు:
శ్రీ బి. టి. ఠాకూర్.

శ్రీ ఎస్. టి. సదాశివన్, (డిప్యూటి జనరల్ మేనేజర్)
శ్రీ వి. ఆర్. సోనాల్‌కర్, (డిప్యూటి జనరల్ మేనేజర్)

విదేశ బ్యాంకర్లు:
గి నేషనల్ సిటి బ్యాంక్ ఆఫ్ న్యూయార్కు
లండన్ అండ్ న్యూయార్కు.

బ్రాంచీలు:
ఆగ్రా, అజ్మీర్, అహమ్మదాబాద్, (మెయిన్, మనేక్ చౌక్, మస్కాటి మార్కెట్) అలహాబాద్, ఆసన్‌సోల్, అమృతసర్, బెనారెస్, బెంగుళూరు, బరోడ, బొంబాయి, (మెయిన్, కల్బాదేవి) కలకత్తా, (మెయిన్, బుర్రాబజార్, కారన్‌వాలిస్ స్ట్రీట్, భవానిపూర్) కాన్పూరు, కోయంబత్తూరు, ఢిల్లీ దియోగర్, గ్వాలియర్, గిరిడి, హైదరాబాద్ (సింధ్) జైపూర్, కరాచి, కరైకుడి, లాహోరు, లైలాపూర్, మధుర, న్యూఢిల్లీ, నాగపూర్, (కింగ్స్‌వే, చౌక్) ఒకారా (పంజాబ్) పిలని, పుదుక్కోట, క్వెట్టా, సికింద్రాబాద్, షికార్‌పూర్, సూరత్.

పే ఆఫీసులు:
అలిఘఢ్, బిండ్‌కి (కాన్పూరు) మియాన్ చన్ను (ఒకారా) మాంటుగమరి (ఒకారా) పల్వాల్ (ఢిల్లీ).

త్వరలో బ్రాంచీలు తెరవబడు స్థలములు
కొలంబో, లక్నో.

ఆర్. వేణుగోపాల్, మేనేజరు.
సౌకార్‌పేట బ్రాంచి, మదరాసు.

THE UNITED COMMERCIAL BANK LIMITED

ఈ బ్యాంకు బ్రాంచీ యొకటి
30-4-45 సోమవారము
126, దేవరాజ్ మొదలి వీధి,
సౌకార్‌పేట, మదరాసునందు తెరవబడును.
(పెద్దకేశవపెరుమాళ్ కోవెల తరువాత)

అమ్మకము

విద్యుద్దీపములు, రెండు గేరేజీలు,

8 బిజిఇళ్లు, ఒకబావి, పెద్దకాంపౌండు కలిగి యుద్ధమునకు ముందు నెలకు రూ. 100 అద్దె వచ్చుచుండిన పెద్ద బంగళా 44, మెయిన్‌రోడ్డు, సెంట్ థామస్ మౌంట్, మద్రాస్, రూ. 80,000 లకమ్మబడును:-

డా॥ జె. కె. మెకీనా,
బళ్లారి.

ప్రకటన

తాడేపల్లిగూడెంలోని శ్రీ సీతా రామాంజనేయ వైదుమిల్లు రెండు సం॥ రములు అద్దెకు యివ్వబడును. సదరు మిల్లు ఆయిల్ యింజను క్రాసింగ్ 39 హార్సుపవరు, 2 అల్లరుగు ఒక షెల్లరు కలిగి రోజు 18 బ 250 లు ధాన్యము మిల్లింగుచేయగలదు. ది 30-4-45 తేది సాయంత్రము 3 గంటలకు మిల్లు ఆవరణలో పేలంపాట వేయబడును. పాటదార్లు రు 500 లు నగదుకట్టవలెను. మరఠంలు యీ క్రిందివారినల్ల తెలుసుకొనవచ్చును.

తాడేపల్లిగూడెం. 23-4-45 | ఆలపాటి వెంకటరత్నం, మేనేజింగు హార్టనర్,

భూముల వేలం ప్రకటన

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా పూటుకూరు, అట్లప్రగడ అండ్ గోటు పడి 3 యస్టేట్లతాలూకు మెరక, పల్లం భూములు కొన్ని 10-5-45, తేదిని పూటుకూరుగ్రామంలోను, 12-5-45 తేదిన కొండూరుబంగళావద్దను బహిరంగ వేలములో విక్రయించబడును. వివరములు కావలసిన వారు యీ దినవారికి వ్రాసి కనుక్కొనవచ్చును.

పులుగుర్త దుర్గాప్రసాదరావు,
జూజారు సమస్తా,
పూటుకూరు, పెనుగొలనుపోస్టు, కృష్ణాజిల్లా.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీలో యీ దినము నుచుహరించిన పనికి సీలుచేసిన టెండర్లు 3-5-1945వ తేదీ మధ్యాహ్నం 2 గం॥ లోపుగా మునిసిపల్ కమీషనరు గారివద్ద తీసుకొనబడును. ఒక్కొక్క టెండరుఫారము వగైరాలు మునిసిపల్ ఆఫీసులో రు. 1-0-0 జమకట్టినమీదట పంపబడును. ఇతరవివరములు మునిసిపల్ సూపరింటెండెంటుగారి ఆఫీసులో ఆఫీసుకాలమందు తెలిసికొనవచ్చును.

(1) కాలువలో మట్టితీయ్వి సర్వాపురం కాలువరోడ్డు మార్జినులు బాగుచేయుట యస్టిమేటు రు. 1,000/-

పాలకొల్లు, 23-4-45. } (సం) ఎస్. రామమూర్తి, ఇ. ఏ., కమిషనరు.

నోటీసులు

గుంటూరులోని యు. ఎల్. సి. మిషన్ ప్రెస్, యికనుండి లూథరన్ ప్రెస్, గుంటూరు అను పేరుతో వ్యవహరింపబడునని మా కాతాదారులు యావత్తు మంది గమనింపగోరుచున్నాము. Vide Government authority D. Dis P. Con. E. 332/45 dated 6-4-45.

ఆర్. జాన్,
మేనేజరు.

శ్రీ వి. జి. కృష్ణమూర్తి 10-4-45 బగాయతు నా పుదోద్యోగములో నుండి మానుకున్నాడు. కాబట్టి నా తరఫువగాని, మెసర్సు శ్రీ సీతారాం పిక్చర్సు తరఫువగాని, మైసర్సు బృందావన్ టాకీస్ లిమిటెడ్. మదనపల్లి తరఫువగాని యే విధమైన వ్యాపారము చేయుటకు అతనికి ఎటువంటి అధికారములేదు. ఒకవేళ విరుద్ధముగా అతనితో యేదైనవను లావాదేవీలు జరిగినయెడల, అవి వారి స్వంతబాధ్యతపైనే జరుపుకొన్నట్లు యెంచుకొనబడును.

టి. నాగపోతరావు,
జెనరల్.

త్రాగునీరు

త్రాగునీరు గోదావరిజిల్లాబోర్డుయాజ మాన్యములో వున్న కాలువగట్టు గ్రామం తాలూకా త్యాజంపూడి కుర్రుపాలెగ్రామములో పన్నుపరంతిన్న 21-1-1941 నం॥ మూర్తిగోదావరిజిల్లా గెజెట్టులో గ్రా-వి. యొక్క గ్రామపంచాయతీలు ప్రమాణపరుచుబడి పట్టిన్న 1364 ఫసలీవరకు పూలపల్లి కాలవ నక్షత్రము మాదిరాంపురం బుచ్చిరెడ్డి కీలలోవుంది త్యాన్నాలు రాబడికటుపడింన్న యా 68-77 సెంట్లు భూమి సదరు గ్రామ గెజెట్టులో ప్రచురుపబడిన మనుసులకు లోబడి 1365 ఫసలీ సదరుగోదావరి సానుబడినిమిత్తం 12-5-45 తేదీ మధ్యాహ్నం 3 గంలిలకు త్యాజంపూడిగ్రామములో పిలాపూరం లోకల్ సంతు అడ్డంటుంటు బహిరంగవేలం వేయబడునని యీదను మూలముగా తెలియచేయుచున్నారు.

(సం.) బి.బి. సర్వారాయుడు,
ప్రెసిడెంట్లు, డిస్ట్రిక్టుబోర్డు మూ॥ గో॥ కాకినాడ,

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజచైత్ర బ॥ ప్రథమ
1945 సం॥ ఏప్రిల్ 28 శనివారం

శ॥ బ ప్ర సా 5-14 విశా తె 6-14 వర్జ్యం ప 10-4 మొ 11-49 కు.

బ॥ ద్వితీయ ఏప్రిల్ 29 ఆదివారం

ఆ॥ ద్వితీయ సా 6-41 అనూ పూర్తి వర్జ్యం ప 10-29 మొ 12-13 వరకు

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ నిజచైత్ర బ॥ ప్రథమ
శనివారము

అసలు సమస్య

భారతప్రభుత్వంవారు ప్రకటించిన పారిశ్రామిక విధానాన్ని సమర్థించుతూ సైనింగుసభ్యులు సర్ ఆర్దేషిర్ దలాల్‌గారు కొత్తగా చేసిన ప్రకటనవల్ల ప్రభుత్వవాదానికి పటుత్వమేమీ కలగలేదు. పారిశ్రామిక విధానాన్ని గురించి సిద్ధాంతరూపేణా ఎవ్వరికేమంత ఆక్షేపణ వుండదు. పారిశ్రామిక ప్రణాళికలను అమలుజరపటంచేత రష్యాలో అల్పకాలంలో అపూర్వమైన అభివృద్ధి కలిగినది మొదలు ప్రపంచంలో ప్రతి ఆధునిక ప్రభుత్వమూ ఇట్టి ప్రణాళికలను అనలంబించటానికి సిద్ధపడింది. యుద్ధంవల్ల ఈ విధానానికి ప్రతి దేశంలోనూ మరింత అవసరం ఏర్పడింది. స్వతంత్ర భారతదేశంలో ఇకముందు అధికారంలో వుండే వారెవ్వరైనప్పటికీ ఇట్టి పారిశ్రామిక పథకాలను అమలు జరపక తప్పదు. నేడు ప్రభుత్వం వారు ప్రకటించిన పారిశ్రామిక విధానాన్ని ఆక్షేపిస్తున్న కాంగ్రెసు సభ్యులారే, తాము అధికారంలో వుండినప్పుడు పారిశ్రామిక ప్రణాళికలను తయారుచేసేందుకు తీవ్రంగా కృషిచేశారు. అందుచేత, పారిశ్రామిక విధానం యొక్క సూత్రానికి ప్రజాక్షేమం కాంక్షించేవారెవ్వరూ వ్యతిరేకులు కారు.

ప్రస్తుతం ప్రకటించబడిన విధానంయొక్క లక్ష్యం ఏమిటి? దీనివల్ల ప్రయోజనం పొందగలవారెవ్వరు? ఈపథకాన్ని నిర్వహించేవారెవ్వరు? అనునీ ఈ మూడు విషయాలను ఆధారపరచుకొని మాత్రమే ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని ముఖ్యంగా పరిమర్శిస్తున్నాము. ఈ మూడు ప్రధానమైన విషయములకు ఆగగలిగిన విధానమే దేశానికి ఆమోదార్హమౌతుంది. ఆ విధంగా యోచించిన పక్షంలో ప్రజా ప్రాతినిధ్య మే మాత్రమూ లేక, బ్రిటిషు ప్రభుత్వంయొక్క చెప్పుచేతలలోనడుచుకొనవలసిన, తాత్కాలికమైన ప్రస్తుత తాబేదారీ ప్రభుత్వం ఇటువంటి ప్రధాన పారిశ్రామిక విధానాలను అమలు జరపబూనటంవల్ల మేలు కంటే కీడే ఎక్కువ కలుగుతుందని అనుమానించేటందుకు అవకాశమున్నది. భారతదేశంయొక్క భవిష్యచ్ఛ్రేయోభిలాషులకు సంబంధించిన ఇట్టి కీలకమైన ప్రణాళికలు జయప్రదంగా అమలు జరపబడి, నాటి సఫలతకు సంపూర్ణప్రయోజనం చేకూరవలెనంటే ప్రజలయొక్క సహకారాన్ని సానుభూతులు అత్యవసరము. ప్రస్తుతం అఖిలభారతంలో ప్రజల భారతప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపూర్ణంగా అనుభవించగలదని ఇదమిత్థంగా తులతూగదని ఇదివరకే కొన్ని మాసాలలో విశదమైంది. అందుచేత ప్రజల విశ్వాసాన్ని సంపూర్ణంగా అనుభవించగల జాతీయప్రభుత్వమే ఇట్టి ప్రణాళికలను ప్రవేశపెట్టటానికి గాని, నిర్విఘ్నంగా నెరవేర్చటానికి గాని సమర్థమైన వుంటుందని వేరే చెప్పబనిలేదు. ఈవిషయాన్ని సర్ దలాల్‌గారే ఇదివరలో అంగీకరించియున్నారు.

ఇంతేగాక, కాంగ్రెసు నాయకుడైన శ్రీ భూలాభాయి దేశాయిగారు చెప్పినట్టు, భారతశాసనసభలో అనేక పర్యాయములు ఈవిషయమును గురించి చర్చించేటందుకు అవకాశమేర్పడివుండగా, ప్రభుత్వంవారు ఈ విధానాన్ని గురించి ఒక్కముక్క అయినా బయటపెట్టక శాసనసభ విరమించబడిన వెంటనే తను ప్రణాళికను దేశానికి వెల్లడిచేయటం అనుమానాస్పదంగా లేకపోలేదు. ఇందువలన ఈ విధానంవల్ల లాభం పొందవలసినవారు పూర్తిగా భారతీయులేనా, విదేశీ పెట్టుబడిదారుల స్వార్థం కూడా ఇందులో లేకుండా వున్నదా అని సందేహించవలసినస్తుంది. నేడధికారంలోవున్న ప్రభుత్వం బ్రిటిషు పెత్తనదారులను నిగ్రహించి భారతప్రజల హక్కులను సంరక్షించగల దనుమాట వాస్తవమాట.

బ్రిటనులో యుద్ధకాలపు కంట్రోళ్లను యావత్తూ తొలగించవలసిందని కోరుతూవుండే టోరీ పెద్దలు ఇండియాలో భారీ పరిశ్రమలను ప్రభుత్వం నిర్వహించవలెనన్న పద్ధతికి ఎందుచేత సుముఖులుగా వున్నారన్నది దీర్ఘంగా, తీవ్రంగా యోచించవలసిన విషయం. ఇండియాలో భారీ పరిశ్రమలన్నీ ప్రభుత్వ నిర్వహణలోనే వుండి, ప్రస్తుత ప్రభుత్వవిధానం మాత్రం మారకుండా వుండేట్లయితే, భారతప్రభుత్వం బ్రిటిషుప్రభుత్వానికి తాబేదారు కాబట్టి, నిజానికి బ్రిటిషుప్రభుత్వమే భారత పారిశ్రామిక విధానంమీద పెత్తనం కలిగివుంటుంది. అందువల్ల రాజకీయంగానే గాక, ఆర్థికంగా కూడా భారతదేశంయొక్క పరాధీనత పరిపుష్టమౌతుంది. అందుచేత, పరిశ్రమలను ప్రభుత్వం నిర్వహించటమూ, ప్రైవేటు వ్యాపారస్థులను ప్రోత్సహించటమూ అన్నది ప్రస్తుత సమస్యకాదు; మొదట పేర్కొన్నట్లు, ఏ వుద్దేశంతో, ఎవరి ప్రయోజనాన్ని ఆశించి, ఎవరు దీనిని నిర్వహించాలన్నదే ప్రధానసమస్య. ప్రజలకు బాధ్యులై, సంపూర్ణ ప్రజాప్రాతినిధ్యాన్ని అనుభవించ జాలిన బాధ్యతాయుత జాతీయ ప్రభుత్వమే ఇలాంటి ప్రణాళికలను అమలు జరిపేందుకు అర్హమైవుంటుంది. అట్టి ప్రభుత్వం నెలకొల్పబడనంతవరకు ఈ ప్రణాళికలు, స్వతస్సిద్ధంగా ఎంత గుణవంతము లైనప్పటికీ, అస్వతంత్రమైన ప్రభుత్వాల చేతులలో ఉపకారంకంటె అపకారం ఎక్కువ చేయటానికి అవకాశాలు కన్పించగలవు.

ఆంధ్రులకు ఎంజినీరింగు కాలేజి

ఆంధ్రులకు వాగ్దానం

మద్రాసు, ఏప్రిలు 27: ఆంధ్రరాష్ట్ర విద్యాలయమువారు ఎలక్ట్రికలు, మెకానికలు, సివిలు ఎంజినీరింగు, ఏరోనాటికలు, మైనింగు ఎంజినీరింగు కూడా నేర్పే కాలేజి నిర్మించుటకు అనుమతిన్నీ సదుపాయములున్ను లభించునని ఆశిస్తున్నారు. ఆస్థానగారు నిన్న ప్రకటించారు. ఆస్థానగారు ఆంధ్రులకు వాగ్దానం చేసినట్లు, సింధీకేటు సభ్యులు వి. గోపాలరెడ్డిగారు బహిరంగసభలో ప్రకటించారు.

జపానులోని జర్మన్ నౌకలు తలొంగకు బోటు

లండన్, ఏప్రిల్ 27: జపానులోని జర్మన్ నౌకలు ఇటాలియన్ పతాకాన్నులను అలంకరించుకొనియున్నవని రాయిటర్ వారి ప్రకటన.

పోలెండ్ ప్రాతినిధ్య సమస్యను చర్చించటానికి సమావేశమైన మాలటావ్, బెట్టెన్నియస్, ఈడెన్.

ప్రపంచభద్రతా సంఘంలో ఇండియాకు ప్రాతినిధ్యము

శాన్‌ఫ్రాన్సిస్కో సభలో భారతప్రతినిధుల కోరిక

[బి. శివరావుగారి ప్రత్యేకవ్యాసము]

సాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 24: సాన్‌ఫ్రాన్సిస్కో సభకు భారతదేశ ప్రతినిధులుగా సర్ ఏ. రామస్వామి మొదలియారు, సర్ ఫిరోజుఖాన్ నూను, సర్. వి. టి. కృష్ణమాచారిగార్లు చేరినారు. వీరు చంకింగు నగరమందలి భారతప్రభుత్వపు ఏజెంటు జనరల్ కే. పి. యస్. మీనన్‌గారు భారతీయప్రతినిధులకు ముఖ్యులు హోదాగా ఆదివారం నాడు స్కోకు విమానం మీద విచ్చేసిరి. అమెరికాలో ఇండియా ప్రభుత్వపు ఏజెంటు జనరల్ సర్ గిరిజాశంకర్ బాజపాయిగారు కూడా యీసభకు ఆహ్వానింపబడిరి. కాని రూజువెల్టు మరణించిన కారణమున కొత్తగా యేర్పడిన కొన్ని పరిస్థితుల మూలంగా బాజపాయిగారు ఆహ్వానమును అంగీకరించుటకుగాని సభకు వచ్చుటకుగాని వీలులేకపోయింది. వ్యవహారపత్రముల వ్రాయుటలో భారతప్రభుత్వము వారి ముసద్దీదైన జె. బాన్జీగారు భారతీయప్రతినిధి వర్గముతో వచ్చారు. ఆర్థిక వ్యవహారములలో సలహాదారుగా పనిచేయుటకు ప్రొఫెసరు పి. జే. థామసుగారు రానున్నారు.

భారతదేశానికి ప్రాతినిధ్యం

భారతదేశము చాలా పెద్దరాజ్యమగుటయు, యుద్ధానంతరం ఆసియా ఖండంలో ఎక్కువ ప్రాబల్యము వహించుననియు, యుద్ధసమయంలో విశ్రమం కలిగి భారతదేశం చాలా తోడ్పడినదగుటయు, అందువల్ల మున్ముందు ఏర్పడబోవు అంతర్జాతీయ సంస్థకు సంబంధించిన ప్రపంచ భద్రతా మండలిలో భారతదేశానికి ప్రాతినిధ్య ముండవలెననియు భారతీయ ప్రతినిధులు వాదింపదలచియున్నారు. నైతాలో సమావేశంగా భారతదేశానికి కూడా ప్రపంచ భద్రతా మండలియందు ప్రాతినిధ్య ముండవలెనని కోరుతున్నారు. అట్టిది సాధ్యపడకపోయినచో, సదరు ప్రపంచ భద్రతా మండలివారు సభ్య రాజ్యములుగా ఎన్నుకొనుటకు కెనడా గాని, పోలెండుగాని, టర్కీగాని ఎంతవరకు అర్హత కలిగియున్నదో వారితో సమానంగా భారతదేశం కూడా ఎన్నికను అర్హత కలిగినదై యుండవలెనని వాదిస్తున్నారు. భద్రతామండలిలోని సభ్యవర్గసంస్థ పరిమితమై యుండుటవల్ల, సభ్యస్థ రాజ్యములుగా ఎన్నుకోబడదగిన యీ రాజ్యాలకు న్యాయం జరుగనేరదు. కాబట్టి భద్రతా మండలియొక్క సభ్యత్వ సంఖ్యను 18 గా హెచ్చించవలెనని భారతీయ ప్రతినిధివర్గం సూచింపదలచియున్నది. అంతర్జాతీయ సమితికి సంబంధించిన సాంఘిక ఆర్థిక మండలియందు ఉండే సభ్యవర్గపద్ధతినే అనుసరించవలెను. ఆ పద్ధతి కూడా సాధ్యముకానియెడల భద్రతా మండలిలోని రాజ్యాలు మూడవ రాజ్యములుగా నుండుటకు అధికంగా 7 రాజ్యములకు అవకాశమును భద్రతా మండలిలో కన్పించవలెను. ఈ సహకార రాజ్యములకు భద్రతామండలి సమావేశములకు వోటింగు హక్కు మినహాగా యితర హక్కు స్వాతంత్ర్యము లన్నియు ఉండవలెను.

ఈ భద్రతామండలియొక్క సభ్యవర్గ నిర్మాణపద్ధతిని కొన్ని సంవత్సరముల కొకమారు అనగా 5 సం॥ ల కొకమారు 10 సం॥ ల కొకమారు పునఃపరిశీలనచేసి దాని నియమ నిబంధనలకు అనుగుణమగునట్లుగా సవరణ మార్పులు చేయుచుండవలెనే మాదిరి కూడా చేయవచ్చును.

యుద్ధానంతరం భారతదేశం ఇలాగుండుటకు ఆధునిక రాజ్యం గానిలకాలం అంటేలేదు. జపానుకు జయించివశపరుచుట ఆసియాఖండము ప్రపంచాంతర్జాతీయ వ్యవహారములలో ప్రాముఖ్యము వహించగలదు.

నాయకుల విడుదల

ఈ సాన్‌ఫ్రాన్సిస్కో సభ జరుగుచున్న కాలంలోనే లార్డ్ వేవెలు బ్రిటిషు ప్రధాని చర్చిలుగాను ఒప్పించి సంకిల జవహరులాలు నెహ్రూగారిని వెల కొద్ది యితర కాంగ్రెసు నాయకులను విడుదల చేయించవచ్చును. జాతీయ ప్రభుత్వవర్గమును ఢిల్లీలో ఏర్పాటు చేయించవచ్చును. ఈ విషయంలో సమాధానమేర్పడి వ్యవహార పరిష్కారమై జాతీయప్రభుత్వ వర్గము ఏర్పడేరకు మాత్రమే సర్ ఏ. రామస్వామి మొదలియారు సర్ ఫిరోజుఖాన్ నూను గార్లు సైప్రాయి కార్యవర్గ సభ్యులుగా ఉంటారు. కాబట్టి భారతదేశ జాతీయనాయకులు హర్షించే విధంగా రామస్వామి మొదలియారు ఫిరోజుఖాను నూనుగార్లు అంతర్జాతీయసంస్థ నేర్పాటుచేయు విషయములో జంబర్టను ఓక్స్ ప్రణాళికలో నిర్వచింపబడిన పద్ధతికి మార్పులను సూచిస్తారనే అంశము సందేహాస్పదంగానే ఉంది.

వేవెల్ సూచన

1 వ పేజీ తరువాయి

అలా బిరుదం యిచ్చిన తర్వాత భారతస్వపరిపాలనకు త్రోవచక్కబడవచ్చును. అమెరికా చిన్న ఫిరాయింపు రాండోల్ఫు, అమెరికా చర్చిలుకు అంతే వాసిగా ఉంటున్నాడు.

వేవెలు సూచించిన పద్ధతులను బ్రిటిషు అధికారవర్గము హర్షించకపోవుటవల్ల ఆయనకు కొంత అశాభంగం కలిగినట్లు తెలుస్తున్నది. అనుదినం అమెరికాతో మాటలాడుతూనే ఉన్నాడు. ఇతర మంత్రులతో కూడా మాటలాడినా ప్రయోజనం కన్పించలేదు. క్రిప్సు ప్రతిపాదనలకు మించిన కొత్తనిర్ణయంచేయుటకుప్రధానమంత్రి చర్చిలు అంగీకరించుట లేదని తెలియుచున్నది. మంత్రులు ఒప్పుకోదలిచినదానికి మరొకమెట్టు పైగానే వేవెలు సూచిస్తున్నాడు. మరికొన్ని దినాలు లండన్‌లోనే ఉండి, అధికార్లతో మాట్లాడినే వారిని ఒప్పించగలననే "అనే" ఆశతో వేవెలు నెంటనే బయలుదేరి రాసంగా కాలయాపన చేస్తున్నాడు.

కొత్తఎన్నికలు జరుగవు

లండన్, ఏప్రిలు 26: భారతదేశంలోని వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతోను మంత్రివర్గము సేర్పాటుచేసి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాధికారమును ఒప్పజెప్పుటకు పూర్వము క్రొత్త ఎన్నికలు జరుపుటలో నష్టమేమీ ఉండదా? ప్రస్తుతం కంటె విస్తృతంగా ఎక్కువమందికి వోటింగుహక్కులు కలుగజేయాలని ఆలోచిస్తున్నారా అని కార్మికపక్ష సభ్యుడు ప్రయన్ ప్రశ్నించాడు. ఎక్కువ మందికి వోటింగుహక్కులు కలుగజేయటం చాలా పెద్దపని. ఇప్పుడు స్వరలో చేయడానికి సాధ్యమైన విషయం కాదని అమెరి బదులు చెప్పాడు.

ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు బడ్జెటును నిరాకరించారు గదా, సభవారికి విశ్వాస పాత్రులైన కొత్త కార్యవర్గ సభ్యులను నియమించు జవరలు నియమించుటకు పూనుకొన్నారా అని స్టీఫెన్ డేవిస్ అడిగాడు.

కార్యవర్గసభ్యులు శాసనసభలకు బాధ్యులుకారు. అటువంటి నియమాన్ని విధానంలో ప్రభుత్వపక్షం ప్రతిపాదించిన బడ్జెటును శాసనసభవారు నిరాకరించడం అనివార్య మవుతుంది. కనుక ప్రభుత్వ కార్యవర్గము పది బాధించదని ఎమెరీ జవాబు చెప్పాడు.

పోలెండ్ విషయమై అంగీకారం కుదర్లేదు

సభ విజయవంతమైనదని సమస్యా పరిష్కారంపై ఆధారపడి ఉంది

సాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 26: సంయుక్త రాజ్యముల సభ ప్రారంభమైన కొద్ది కాలానికే పోలిషుసమస్య పరిష్కారపు కాశములు తగ్గిపోయినవి.

బ్రిటన్ అమెరికాల ప్రతిపాదనలను రష్యా అంగీకరించితే సరి లేనిపక్షములో ప్రతిష్టంభన అనివార్యం అసలు సమావేశమే విఫలం కావచ్చును, అని పోలిష్ మితవాద పక్షనాయకులు మికోలాజిక్ మన్నిహితులు యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెలిపినారు.

గూట్టా సూత్రములను అమలు జరుపవలసిందేనని అగ్రనాయకులు ట్రూమన్ సోవియట్ విదేశాంగమంత్రిని హెచ్చరించినారు. లుబ్లిన్ కమిటీని ఆహ్వానించే విషయములో బ్రిటన్ అమెరికాల ధోరణి ఏమీ మార్పుచెందలేదని కూడా మాలటావ్‌కు ట్రూమన్ తెలిపినారు. ఇజేఝోరణిలో బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ఈడెన్ ద్వారా మాలటావ్‌కు జాబు పంపినట్లు కూడా తెలుస్తూవున్నది.

మాలటావ్ ఈ విషయాన్ని స్టాలిన్‌కు తెలియచేసినట్లున్నూ క్రెమ్లిన్ అంగీకారాన్ని నిరీక్షించుతూ ఉన్నట్లున్నూ ఇక్కడ విషయజ్ఞులు అనుకుంటూఉన్నారు. స్టాలిన్ వైఖరి మారుతుందనే ఆశ లండన్‌లోని పోలిష్ వర్గాల్లో లేనేలేదు.

రాజ్యత్రయ విదేశాంగ మంత్రులు ఇవాళ మార్షల్ స్టాలిన్ సమాధానమును చర్చించడానికి సమావేశ మౌతూ ఉన్నారని రాయిటర్ విలేఖరి తెలియచేస్తున్నాడు. ఈ సమావేశములో మాలటావ్ తన ప్రభుత్వ నిర్ణయములను విశదీకరించుతారు.

రాత్రి 11 గంటలకు తలవని తలంపుగా మాలటావ్ గారు పత్రికా విలేఖరుల నాహ్వానించి ఆనవసరమైన ఆలస్యం లేకుండా, యాల్టా ఒప్పందానికి అనుగుణ్యంగా పోలిషుసమస్యను పరిష్కరించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామని తెలిపినారు. అది అంతసులభమైన ప్రశ్న కాదన్నికూడా వారు నివేదించినారు.

"ప్రస్తుత సమావేశము పోలిష్ ప్రభుత్వమును గురించి చర్చించును. సాన్ ఫ్రాన్సిస్కో సభలో పోలిష్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఉండవలెననే నేను కోరుతూ ఉన్నాను. పోలిష్ ప్రశ్న సమాధానం కొరకు బ్రిటన్, అమెరికా, రష్యాలు పరిశక్తికొలది ప్రయత్నించుచున్నవని మీకు హామీ ఇవ్వగలను.

"పోలిష్‌వారు లేకుండా పోలెండ్ సమస్యను పరిష్కరించడం సాధ్యం అని నేను అనుకోను. పోలిష్ ప్రజాప్రతినిధులమ్య ఏర్పడిందికాదు ఇది. అటు పోలిష్‌వర్గాలు ఇటు మిత్రమండలి కమిషన్ కూడ సంబంధించినది. ఈ విభేదాలు త్వరలోనే తొలగవచ్చునని తొలగుననీ నేను తలంచుచున్నాను. ఈ విషయంలో నాకు ఎలాంటి సందేహమున్నూ లేదు.

"పదహారు రిపబ్లిక్కులకు సభలో స్థానం ఉండాలని అడక్కుండా మూడింటికి మాత్రమే ఎందుకు కోరినారు" అని విలేఖరులు ప్రశ్నింపగా అది మా కనీసపు కోరిక. ఉన్న 16 రిపబ్లిక్కులలోనూ సైబీరియా, యుక్రేన్‌లు ఈ యుద్ధంలో ప్రముఖ స్థానము వహించినవి. క్రైమియా సమావేశములో రూజ్‌వెల్టు, చర్చిల్‌గార్లు ఈ విషయమును గుర్తించి అంగీకరించినారు. బ్రిటన్, అమెరికా ప్రభుత్వాల వైఖరి మారలేదనే నేను విశ్వసించుచూ ఉన్నాను." అని మాలటావ్ జవాబు చెప్పినారు.

బ్రెమెన్ సగపాలు మిత్రవశం

మిత్రసేనల కలయిక

రెండవరోజు జయగుతుంది

పారిస్, ఏప్రిల్ 26: జర్మనీ మధ్యరంగంలో మైల్లికొలదీ మేరలో మిత్రసేనలు రష్యన్లను కలుసుకొన్నట్లున్నది. ఈ విషయమై అధికారప్రకటన తయారవుతుందని కూడా అనుకొంటున్నారు.

బ్రెమెన్‌లో సగభాగం ఇప్పటికప్పుడే మిత్రసేనల స్వాధీనమైంది. నగరమధ్యంలో రెండు కాల్వలదగ్గిలు రేవుప్రాంతంపై చూపు పెట్టుకొని యుద్ధంచేస్తున్నవి. ప్రతిఘటన నన్నగిల్లుతోంది.

జర్మనుల నిరతి నిరోధస్థావరాలు రెండింటిపైనా ఆధారపెట్టబడి యుండవలసినవి.

అటు ఘటికులైన రష్యన్ సైనికులు బర్లిన్ సమీపం మధ్యనా ఎదురుకొనుచున్నారు. ఇటు జనరల్ పాటన్ సైన్యదళాలు రూహ్నూనదిని ఒక పట్టాన దాటి, హిట్లర్ దక్షిణదుర్గం బావ్యారక్షణలలోకి తెగబడినవి.

జగ్గయ్యపేట బాంబుకేసు

ఫెడరల్ కోర్టులో అపీలుకొట్టివేసిరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: జగ్గయ్యపేట బాంబుకేసులో మద్రాసు హైకోర్టు వారిచ్చిన తీర్పులను ప్రత్యర్థుల చట్టప్రకారం 8 మాసములనుండి 7 సంవత్సరములవరకు శిక్షలు విధింపబడిన కురుతి సోమగానం దాచార్యులు మున్నగువారున్ను కలవకొలను శోభనాద్రి మున్నగువారును చేసుకున్న అపీళ్లను నేడు ఫెడరల్ కోర్టువారు కొట్టివేసిరి.

1942 సం॥ సెప్టెంబరు 20 తేదీ రాత్రి జగ్గయ్యపేటలో రెడ్ క్రాస్ సహాయార్థము నాటకము జరిగినప్పుడు హాలుదెనుక తట్టునుండి ప్రముఖ ప్రభుత్వోద్యోగులుండు స్థానములపైపు 2 బాంబులు వేసిరి. వీనిలో ఒకటి పేలెను. మరియొకటి పేలలేదు. పేలని బాంబును పరీక్షింపగా దానిలో పొటాషియమ్ క్లోరేటు, రెడ్ సల్‌ఫైడ్ ఆఫ్ ఆర్సెనిక్ గుడ్డతో చుట్టబడినట్లు తెలియవచ్చెను. 9 మంది అరెస్టు అయినారు. స్పెషల్ ఫస్టు క్లాసు మేజస్ట్రేటు ముద్దాయిలకు శిక్షలు విధించెను. మద్రాసు హైకోర్టువారు అపీళ్లను కొట్టివేసిరి. కాని ఫెడరల్ కోర్టుకు అపీలు చేసికొనుటకు సర్టిఫికేటు యిచ్చిరి.

ఫెడరల్ కోర్టులో ముద్దాయిల పరోక్షమున విచారణ జరిగెను. బి. శెనర్జీగారు దరఖాస్తుద్వారా పక్షమున వాదించుచు యిట్లు చెప్పిరి: మద్రాసు హైకోర్టువారు వెంటనే సర్టిఫికేటు యివ్వలేదు. దరఖాస్తు పెట్టిన తరువాత కొలవలు వచ్చుటచే ఆలస్యమయ్యెను. ఫెడరల్‌కోర్టు నిబంధనల ప్రకారము హైకోర్టు తీర్పు చెప్పిన తరువాత 90 రోజులలోగా అపీలు చేయవలసియున్నది. ఈ అపీలును ఆలస్యముగా దాఖలు చేయుటచే ఫెడరల్ కోర్టువారు లిమిటేషను 'జాక్షిపోయెను కారణమున దాని సంగీకరింపలేదు.'

శెనర్జీగారు వెంటనే దరఖాస్తు పెట్టుచు సర్టిఫికేటు తీర్పులో అంతర్భాగమని యెంచి 90 రోజులకు సర్టిఫికేటు యిచ్చినరోజునుండి లెక్కింపవలెను గాని తీర్పు చెప్పిననాటి నుండియు లెక్కింపరాదని వాదించిరి. ఈ వాదమును కోర్టువారు అంగీకరింపలేదు.

ముద్దాయిలు ఖరీదులలో నుండుట చేతను, ధనవంతులు కాకపోవుటవల్లను ఆలస్యము జరిగెననియు, కేసునందలి విషయమును విచారింప ఫెడరల్ కోర్టుకు అధికారము కలదనియు శెనర్జీగారు వాదించిరి.

లిమిటేషనును సంబంధించిన చట్టమునకు ఫెడరల్ కోర్టువారు అత్యంతప్రాముఖ్య మొసంగుచున్నారనియు క్రమముగా అపీలుచేసినప్పుడే కేసులోని విషయమును కోర్టువారు విచారింప వీలుకలదనియు న్యా॥ జస్టిస్ భుల్లాఖానుగారు చెప్పిరి.

(కోర్టువారు అపీలును కొట్టివేసిరి.)

ఇదేసమయంలో జనరల్ వాచ్ 7 వ సైన్యం మ్యూనిక్ మీదికి ఉరుకులూ పరుగులూ పెడుతోంది. మ్యూనిక్ ఇక 30 మైళ్లులోపున ఉంది.

తూర్పు, పడమర రంగాలలోని మిత్రసేనల కలయిక రెండురంగాలలో జరుగవచ్చునని కొంటున్నారు. డ్రెడెన్ దగ్గర ఉత్తరసేనలకూ మధ్య 16 మైళ్లు ఎడం ఉంది. బర్లిన్‌కు పడమటగా ఉన్న రష్యను అగ్రదళాలు ఎల్బీనదిమీద ఉన్న జనరల్ సింప్సన్ 9 వ సైన్యాన్ని కలుసుకోవచ్చు.

బర్లిన్‌ను మధ్యస్థంజరంలో ఇరుకుంచాలని రష్యనులు ఖార్కీవ్‌దేశాన్ని అతివేగంగా కమ్మివేస్తున్నారు. ఇప్పుడు బెసన్ హోర్నర్ సేనలకూ స్టాలిన్ సేనలకూ మధ్య 30 మైళ్ళు ఎడమేఉంది. అక్కడికాస్తా పోతే ఉత్తర దక్షిణ జర్మనీలకు ఒకదానితో ఇంకొకదానికి సంబంధం తెగిపోతుంది.

బర్మింగ్‌హామ్ కుర్గంపైకి పోతున్న పాటన్ బలగాలు రీడెన్స్‌బర్గును తూర్పు పడమరలనుంచీ, మ్యూనిక్‌కు ఉత్తరం నుంచీ ముంగుకు తూగుతున్నవి. హిట్లర్ నివాసప్రదేశం ఇంకా 75 మైళ్ళుంది.

రూహ్నూబు నదినిదాటిన పాటన్ బలగాలు రీడెన్స్‌బర్గును పట్టుకొన్నవి. పడమటను 40 మైళ్ళమేరాన మరికొన్ని బలగాలు రూహ్నూబ్ నదిమీద ఇంగ్లోస్టాడ్ అనే పెద్దపట్నాన్ని పట్టుకొన్నవి.

తూర్పున ఇతర బలగాలు ఈసెర్ అనే మెకప్లాటాన్ పట్నాన్ని వశపర్చుకొన్నవి.

బవేరియాలోని ప్రాచీన నగరమైన ఆగ్స్‌బర్గు శివార్లలో యుద్ధం ప్రజ్వరిల్లుతోందని జర్మనీ అధికార వార్తా రేడియోలో చెప్పారు. ఆగ్స్‌బర్గు మ్యూనిక్‌కు పోయే ప్రధాన వైలుమార్గ

వేలకొలది గెలుపొందుచున్నారు!! పోటీచేసి మీరూ గెలవండి

రూ 1200 బహుమానములు మల్టీంగారు - గ్యారంటీ బహుమానములు. ముగింపు తేది 15-5-45.

మనోహరీ కాంపిటీషన్ నెం. 27 & 28

కూపన్లు:-రూపాయికి 3—3 రూపాయిలకు 10—రూ 5 లకు 20.

నెం. 27 | | | | | | | | | | మొత్తము 48

పోట్యూపన్లు సీలువేసి లోఅడ్రసుతో సెంట్రల్ బ్యాంకులో ఉంచితిని.

నెం. 27 కూపనులోనున్న 9 తొమ్మిది కాళీగళ్లను 0 నున్న మొదలు 10 వరకగల అంకెలను ఉపయోగించి అడ్డుగాకూడా మొత్తము 48 నలుబది ఎనిమిది వచ్చునట్లు పూర్తిచేయవలె.

	45	

స్క్వేర్‌లోనున్న నెం. 18 కూపనును, ఉపయోగించిన అంకె తరిగి వెనకటంపు ఎటు కూపనూ మొత్తము 135 నూట ముప్పదిమూడు వచ్చునట్లు పూర్తిచేయవలెను = (నిబంధనలు:-ఎన్ని కూపనులైనను వ్రాసి పంపాలి. రుసుము మనియార్డరు ద్వారా పంపుతూ 0-2-0 లు ఫలితములు జాబితా నిమిత్తం పంపాలి. మీనేజరు చేయు తీర్పులకు అంగీకరించుటకు యిష్టపడువారే పోటీ చేయవలెను. ఫలితములు 25-5-45 నాటికి అందజేయబడును — (కాంపిటీషన్ నెం. 27 కు మొత్తము రూ 700 లు) (రూ 400 మొదటి — రూ 200 రెండవ — రూ 100 మూడవ) బహుమానములు — నెం. 28 కు మొత్తము రూ 500 లు (రూ 300 మొదటి — రూ 125 రెండవ — రూ 75 మూడవ) బహుమానములు —

* రూ 6-0-0 పంపువారు కాంపిటీషన్ 1-నుండి 3 కూపనులు చొప్పున మొత్తము 12 కాంపిటీషనులకు పోటీచేసి ఎన్ని బహుమానములైనను పొందవచ్చును.

MANOHARI COMPETITIONS, COCANADA.

GOOD SHINING! TEL. STARLO BEST QUALITY!! ESTD. 1923 CHEAPRATES!!!

INDIAN STARLO DIAMONDS REGD.

SIZE		
½, ¾, ⅞, 1	100 Rs.	25
2½, 3, 4, 5	" "	17
6, 7, 8, 9, 10	" "	15
11 to 20	" "	14

APPLY TO S. JESUBRAMANIA CHETTY & CO. JEWELLERS, TRICHINOPOLY.
ORDER WILL BE SENT ACCORDING TO MARKET FLUCTUATIONS

జె. డబ్ల్యు. డిపోవారి

గ్రేప్ టానిక్.

పసిపిల్లల వైద్యమునత్యేక నిపుణులు డాక్టరు ఐ.యస్.యన్ (ఆర్.ఐ. యం.పి) గారిచే తయారైనది.

కాకినాడలోమన దేశపు మూలికలతో బిడ్డపుట్టిననాటినుండి నుపయోగించిన ఏవ్యాధు లున్నను నివారించి ఆరోగ్యమును, బలమును సదా కాపాడును, వేనకటి వేలు సీసాలు మందుల పాపులలోనేగాక అన్నిఅంగళ్లలోనూ అమ్ముచున్నారు.

ఏజంట్లు. వి.యస్. నారాయణ సన్సు, కాకినాడ
సబ్ ఏజంట్లు దక్షిణ దేశానికి
కేశవరాం & కో 336 తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు

నరములకు దార్ఢ్యం ఉండాలి

పాంయోటిస్టు సాహసం మీకవసరం లేక పోవచ్చు. కాని అధునిక జీవితపు పడి మీ నరాలబలాన్ని హరిస్తుంది.

పనిపాటులలో నిత్యదూ మీరు మీ దార్ఢ్యాన్ని ఖర్చు చేసుకుంటున్నారు. మీరు వ్యయపరిచే శారీరకబలం ఆహార రూపేణా మీకు తిరిగి వస్తున్నది. కాని మీ నరాలబలం తిరిగి వస్తున్నదా? లేని పక్షంలో త్వరలోనే మీరు "నరాల మీద జీవించ" గలరు.

అలంబిక్ వారి నెర్విటోన్ చెడిపోయి బలహీనత పొందిన నరములను బలపరచి యథాస్థితికి తెచ్చులక్షణమూ, అధికమైన ఉత్తేజము నిచ్చుటయూ, శక్తి దార్ఢ్యములను పెంపొందించుటయూ, రుజువైన ఔషధము. ఈ దివ్యౌషధమును సేవించుట నేడే ప్రారంభించండి

NERVI-tone

నరాలమీద జీవించటం మానెయ్యండి నరములకు దార్ఢ్యం ఉండాలి

నెర్విటోన్ పుష్టికరమైన

నరములకు సత్వరమే మరియు సమర్థవంతమగు టానిక్

AL 299

అలంబిక్ కెమికల్ వర్క్సు, కంపెనీ, లిమిటెడ్, బరోడా
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగు యేజన్సీ (మద్రాసు)
154, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

లక్ష్మీకాంతం కేసు

బ్రాడెల్ మున్షీగారల వాదం

నెల్లూరు, ఏప్రిల్ 27: లక్ష్మీకాంతం హత్యకేసు సెషను విచారణలో ఇవాళ రా. బ. రంగస్వామిగారు మొదటి ముద్దాయి వడివేలు తరఫు వాదం ముగించాక, 2 వ ముద్దాయి త్యాగరాజ భాగవతరు తరఫు న్యాయవాది రోలండ్ బ్రాడెల్ డిఫెన్సువాదాన్ని ముగించారు. కృష్ణన్ తరఫు వాదాన్ని మున్షీ గారు ప్రారంభించారు. 2 వ ముద్దాయి నాగలింగం తరఫు వీరరాఘవన్ గారు; మున్షీ గారి వాదన అయ్యాక అవసరం ఉంటే తాము ఏమన్నా చెబుతామన్నారు.

తర్వాత మద్రాసు సెంట్రల్ కంపెనీ సమస్తా మద్రాసునుంచి నవంబరు 8 వ తేదీన 7-56 గంటలకు నేలంలో ఉన్న కృష్ణన్‌కు ఒక ట్రంకుకాల్ యిక్కడచే, పంపించానని కోర్టు సాక్షి గావచ్చి సాక్ష్యమిచ్చాడు.

భాగవతరు తరఫు వాదం

తర్వాత త్యాగరాజభాగవతరు తరఫు రోలండ్ బ్రాడెల్ ఇల్లా వాదించారు:- భాగవతరు తరఫు ప్రాసిక్యూషనువారు మాపిన సాక్ష్యం సందేహాస్పదంగా ఉంది. అతను కుట్రలో చేరిఉన్నాడనటానికి, కుట్ర ఉన్నదనటానికి తగినసాక్ష్యం చూపలేకపోయారు. భాగవతరు 7 వ తేదీ సాయంత్రం వాల్టాక్సు థియేటరులో కృష్ణన్ చేతి మీదుగా లక్ష్మీకాంతాన్ని చంపటానికి రూ 500 "రక్తపు సొమ్ము" తీసుకు అందచేశాడని ఇందుకు ముగ్గురు సాక్షులను చూపిస్తున్నాడు. అప్రూవరు జయానందసాక్ష్యం తీసుకుంటే అది అసత్య పూరితమని తేలిపోతుంది. కమలనాథన్ సాక్ష్యంలో భాగవతరు నోటినుంచి హత్యాసందర్భంలో ఒక్కమాటైనా వచ్చినట్లు చెప్పలేదు. ఇక రామన్నతో కేసన్ 'ఇప్పుడే భాగవతరు, శ్రీరాములునాయుడు, కృష్ణన్‌ల చూసివస్తున్నా. వైస్రాయిదాకా వెళ్లి అయినా ఏమి జరగకుండా చూస్తానున్నారు' అని అన్నట్లు చెప్పినట్లు చెబుతున్నారు. శ్రీరాములునాయుణ్ణి పదిలేశాక అతనిసాక్ష్యం ఎంతవరకు నమ్మదగిందో తెలుస్తూనే ఉంది.

కమలనాథన్ సాక్ష్యం జయానందం సాక్ష్యం కలవలేదు. రామన్న వృత్తిరీత్యా కథకుడు. అతను అల్లినవన్నీ కథలమాదిరిగానే ఉన్నాయి గాని వాస్తవంకాదు. "నిన్న 11 గంటలకు వచ్చి సి. ఎస్. ఎల్. ను తుదముట్టించి వచ్చాను" అని రామన్న మనికి ఉత్తరం వ్రాశాడు. ఎవరువచ్చి చెప్పారో వ్రాయడు. ఒక్కడు వచ్చాడంటాడు. ఉత్తరంలో వ్రాసిన వేళకు రామన్న ఇంట్లోనే లేనని సాక్ష్యం చెబుతోంది. రామన్న సాక్ష్యం క్రాసుపరీక్ష చూస్తే అతను అబద్ధాలకోరనీ, కథప్రియుడనీ తెలుస్తోంది.

ఇక జయానందాన్ని కేశవమీనన్ తన్నాడనీ, హింసించాడనీ, బెదరించాడనీ, అందువల్ల అల్లాచెప్పాననీ జయానందం చెబుతున్నాడు.

కేశవమీనన్ లేదని అనేశాడు. కాని ఈ విషయమై మీరు అధికారి అని అతని మాట నమ్మారంటే అనుచితమని విన్నవిస్తున్నా. జయానందాన్ని ఎప్పుడో పట్టుకున్నారు. కాని కేశవమీనన్ అరెస్టు చేసి పట్టుకు వచ్చిన దాకా అతని సంగతి తనకు తెలియదన్నాడు. రామానుజు, కేశవమీనన్ బలవంతం చేస్తే వాంగ్మూలం ఇచ్చానని జయానందం చెప్పాడు. మీరు ఇవన్నీ అసత్యాలని తోసి వెయ్యకూడదు. అతను చెప్పింది మరో ఇద్దరైనా బలపరిస్తేగాని దాన్ని స్వీకరించరాదు.

కుట్ర జరిగిన దన్న రోజున కృష్ణన్ ఊళ్లోనే లేడు. కృష్ణన్ నాటకసభ అక్కడ ఉంది కాబట్టి కుట్రస్థలాన్ని వాల్టాక్సుగా సృష్టించారు. ఊళ్లోలేని మనిషికి భాగవతరు రూ 500 ఇచ్చాడంటే ఎంత నమ్మదగిందో ఆలోచించండి. కుట్రలేంటే హత్య ఎల్లా చేస్తారో.

కృష్ణన్ తరఫు వాదం

4 వ ముద్దాయి కృష్ణన్ తరఫు మున్షీ గారు ఇల్లా వాదించారు: నవంబరు 8 వ తేదీన లక్ష్మీకాంతాన్ని పొడిచినందువల్లనే చచ్చిపోయాడా? పొడిచినవాళ్లు పడివేలూ నాగలింగాలేనా? మిగతా ముద్దాయిలు హంగుచేశారా అన్న విషయాలు మీరు బహుజాగ్రత్తగా గమనించాలి. కిళ్లిద్దరిలో ఫలాన ఫలానవాడు పొడిచాడని మీరు నిర్ణయానికి వస్తే, కిళ్లు పొడిచినందువల్ల చచ్చిపోయారో లేదో, నిర్ణయించుకోవాలి. దాన్ని బట్టి 1, 2 ముద్దాయిలకు తగిన ఆధారపడి ఉంటుంది. కిళ్లే హత్యచేశారని గోపాల్ చేత ప్రాసిక్యూషను వాళ్లు ఇప్పించిన సాక్ష్యం నమ్మదగిందేనా అని మీరు నిర్ణయించుకోవాలి. ఈ సాక్షి తప్పితే పడివేలు నాగలింగం పొడవగా చూస్తున్నామని చెప్పినవారు లేరు కొరుకులేరు. మరు ప్రాసిక్యూషనువారు తమ కేసును సరిగ్గా బుజువు చేశారా అని మీరు శ్రద్ధగా గమనించాలి. లేక మీకు సందేహం కలిగినా అని ఆలోచించాలి. పొడిచింది కిళ్లేనా, కిళ్లు పొడిచిన గాయమువల్లనే మరణించాడా లేక ఇతర గాయమువల్ల చచ్చాడా అని మీరు గమనించాలి.

పోస్టుమార్టం:-మీరు ఈ విషయం శ్రద్ధగా చెప్పండి. తీవ్రమైనగాయం చేసినట్లయితే పరిస్థితులు ఎల్లా ఉంటాయో జ్యూరీవారికి చెప్పండి.

మున్షీ గారు:-తప్పకుండా చెబుతాను. నాకు బాలకృష్ణన్ ఒక్కడే గాయాన్ని చూపాడు. పరిశోధించాడు. దాని ప్రమాణాలు నాముందు సాక్ష్యంఇస్తూ శస్త్రగాయమువల్ల ప్రాణంపోయిందో పొడిచిన గాయంవల్ల ప్రాణంపోయిందో చెప్పటం కష్టమన్నాడు. మూత్రపిండానికి దెబ్బ తగలటంవలనే మరణించాడన్నాడు. బాలకృష్ణన్ కేసు మీటులో చూర్పులు కనిపిస్తున్నాయి. మున్షీ గారు ఇంకా వాదిస్తున్నారు.

మధ్యాహ్నం విచారణ

రంగస్వామిగారివాదం

26 వ తేదీ మధ్యాహ్నం విచారణలో రా. బ. వి. టి. రంగస్వామిగారు ఇల్లా చెప్పారు:-పొడిచినవాడిపేరు లక్ష్మీకాంతం చెప్పలేదనటంలో ఆక్సిడెంటు రిజిష్టరూ జనరల్ డయరీ సమస్తులోనూ ఉన్నాయి. రిపోర్టరూ, రిక్షావాడు (మొదటివాడూ మూడవ) అడ్వొకేటు, డాక్టర్ల సాక్ష్యం దాన్ని బలపరుస్తోంది. 8 వ తేదీ 10½ గంటలకే వ్రాశామంటున్న ఎఫ్. ఐ. ఆర్. బుక్కు మర్నాడు దాకా కమిషనరుకు చేరలేదు.

ఒక్కగోపాల్ తప్పితే—?

ఈ సంఘటన పట్టపగలు 10 గంటల వేళ జరిగింది. రెండుమతులు పులుమధ్య ఎవరికీ కనిపించకుండా హత్యకు అనువైనస్థలంలోనే జరిగిందని జ్యూరీవారు స్థలాన్ని చూచి తేల్చుకున్నారు. ఆ సమయం కాన్వెంటుకు ఆంగ్లోఇండియన్ పిల్లలు వచ్చేపోయే వేళ. అనేకరిక్షాలు వస్తూపోతూఉంటాయి. అంత సమృద్ధమైన స్థలమైనా గోపాల్ తప్పితే ప్రాసిక్యూషను వారికి మరోసాక్షి మచ్చుకైనా దొరక్కపోయాడు. దీనివల్ల తేలేదేమంటే లక్ష్మీకాంతాన్ని ఎవడో అజ్ఞాతుడు, ఆకస్మాత్తుగా వచ్చి పొడిచిపోయాడు. దాన్ని తీసుకువచ్చి వడివేలుకత్తికిచ్చుట్టెట్టారు. లక్ష్మీకాంతం పగపూనిన వడివేలుగాని, లక్ష్మీకాంతానికి పాలుపోనే నాగలింగంగాని నిజంగా పొడిస్తే తప్పకుండా లక్ష్మీకాంతం పడిలేవాడుకాడు.

సాక్ష్యంలో సందులు

రిక్షావాడి సాక్ష్యం నమ్మకమా అనే కారణాన అతని సాక్ష్యాన్ని నిర్లక్ష్యం చెయ్యమని సేనను. ఇద్దరూ పొడవస్తూంటగా కండ్లారా చూశానని, తర్వాతవచ్చి చెయ్యి అందిచ్చి లక్ష్మీకాంతాన్ని లేపదీశానని వాడు చెబుతున్నాడు. రక్షాకు దెబ్బతగలలేదన్నాడు. రెండునిముషాలాగో రిక్షాను పైకితీశానన్నాడు. అయినా దెబ్బతిని అబ్బా, అమ్మా అంటూ బాధపడుతున్న లక్ష్మీకాంతం ఇతని రిక్షా ఎందుకు ఎక్కలేదు? ఇతను అక్కడఉన్నట్లయితే అతను ఎందుకు అందులోఎక్కడు. చిన్నప్పయ్య రిక్షాలోకి నగ్గణం ఎందుకు తొయ్యవలసివస్తుంది? గోపాల్ అక్కడ ఉంటే, ఈ సీన్యాదే నిజమైతే లక్ష్మీకాంతమే అతన్ని ప్రత్యక్షసాక్షిగా చెప్పి ఉండడా?

నిజంగా అదివరకు ఆలోచించి హత్య చేసినట్లయితే సాక్ష్యం ఇవ్వటానికి ఈ గోపాలును అట్టే బెడతారా? ఈ కేసులో సాక్ష్యం ఇవ్వటానికే గోపాల్ అక్కడ పొంచి ఉన్నట్లుంది. గోపాల్ పిరికిపంద అయినా కాపాలి లేదా హత్యకు తోడ్పడి అయినా ఉండాలి. నగ్గణం ఇంట్లో లక్ష్మీకాంతం మాట్లాడ బయటికి వచ్చినపుడు గోపాల్ మాయమయ్యాడు. రిక్షావాణ్ణి గూర్చే తనకు అవమానం ఉన్నదని నగ్గణమే చెప్పాడు. రిక్షాతోయ్యటానికి కీడు గూడా తోడ్పడి, కాలికిబుద్ధి చెప్పి వచ్చి ప్రత్యక్షమై ఉండవచ్చు. లక్ష్మీకాంతాన్ని పొడిచారని ఒక ఆంధ్ర విద్యార్థి ఎవరో నగ్గణానికి చెప్పవలసి వచ్చిందికాని ఈ గోపాల్ మట్టుకు చెప్పలేదు. ఆ ఆంధ్ర విద్యార్థి వచ్చినప్పుడు సల్లు లైదుసుగు క్లయింట్లు ఉన్నారని నగ్గణం అన్నాడు. ఉంటే వాళ్లు సాక్ష్యం ఇవ్వటానికి ఎందుకు రాలేదు.

లక్ష్మీకాంతం పట్టలోంచి కత్తిదూసినట్లాగానని గోపాల్ కింది కోర్టులో చెప్పాడు. ఇప్పుడు అతనే లాగి బయటపాలేశాడన్నాడు. నగ్గణానికి, నంచియూరుకు కత్తిని చూపించాడన్నాడు. రెండు సందర్భాల్లోనూ లక్ష్మీకాంతం లేవప్పుడే ఈ పని చేశానంటున్నాడు. మొదట ఒక్కడే పొడిచాడన్నాడు. తర్వాత ఒక్కణ్ణల్లా ఇద్దర్ని చేశాడు. పిల్లో వాలాసాగ్లు పోలీసులు లాకప్‌లో ఉంచారు. ప్రాసిక్యూట్ చేశారు. ఇల్లాటి వాళ్లను పెట్టి పోలీసులు ఎల్లా పడితే అల్లా ఆడించటం సులభమనీ, కిళ్లువాళ్లు ఆడించినట్లు ఆడతారు.

పెద్దమనుషులు ఘట్టాలు

పైగా వడివేలును అరెస్టుచేసి చెప్పినప్పుడు మర్నాడు వరంగాలో గోపాల్ కూర్చున్నాడని ప్రాసిక్యూషను పాత్రుడే అంగీకరించారు. ఆ కాలంలో ఎప్పుడు పడితే అప్పుడు వడివేలును గోపాల్ పట్టివెళ్లవచ్చు. పోలీసులో ఉంచటం కష్టంకాదు. అంగట్లో పడ పేరుకులు పట్టి ఛార్జ్ ఆఫ్ కోర్టుని చూడు నమ్మదగిన నగర ఎంచుకున్నదనే నామనవి. తాను కష్టపడి హత్యానేరానికి రిక్షావాడు ఉంది, రిక్షావాడు లేడని నగ్గణం రిపోర్టుకు ఇంటర్‌ప్రిటేషన్ లోనే చెప్పాడు. అది ఆనాటి పత్రికలోనే వచ్చిందిమరా. గోపాల్ అక్కడ లేడని దానికి ఇంతకన్న నమ్మదగిన సాక్ష్యం ఏం కావాలి?

7 వేళ రాత్రి 10 కూలలక్ష్మీకాంతం జనరల్ కాలిన్సురోడ్డు ఇంట చీకట్లో నడుస్తూ పోతూంటే ఎవరో 8 నురు వెన్నంటి వచ్చినట్లు ఆ ఊర్ధ్వమండలాల్లోనే తప్ప బహిర్ప్రపంచంలో విహారంచెయ్యని పాటకుడు గోపాలస్వామిచెట్టి చెప్పాడు. కుట్రదారులు అర్ధరాత్రి వెన్నంటినట్లయితే అంత సులభసమయంపోనిచ్చి తెల్లవారేదాకా కాపుకు కూర్చుంటారా? అప్పటికప్పుడే అంతంచేసి ఉండరూ? అందుచేత ఆరోపించిన కుట్రకీ, మర్నాడుజరిగిన సంఘటనకూ సందర్భ శుద్ధిలేదు.

ఎరిగినవాళ్లనే ఇరికించారు

ఇందులో ఈ హత్యాకాండకు సంబంధించి, లక్ష్మీకాంతానికి తెలిసిన మనుష్యులనే వడివేలు, నాగలింగం, శీనులను తెచ్చిపెట్టారు. శీనను లక్ష్మీకాంతానికి అంగరక్షకుడనీ, అన్ని వేళలా కాపలా కాస్తూ ఉండేవాడని ఒప్పుకున్నారు. అల్లాంటివాడు నిజంగా లక్ష్మీకాంతాన్ని అంతం చెయ్యదలచుకుంటే - ఏ నిర్జన సమస్థలానికో తీసుకువెళ్లి అధ్యాయం ముగించలేక పోయ్యాడా? కుట్రదార్లు అల్లా చేయించలేక పోయారా? ఇద్దరు అనామకుల అండజేరవలసిన కర్మం ఏమి వచ్చింది. తనుగాకపోతే తనశిష్యులనైనా చేయించవచ్చు. వడివేలు అనామకుడు ఎట్లా అవుతాడు.

ఏమిలేందే కూడకట్టుకు రావటం సాధ్యమా?

ఇక డిఫెన్సు సాక్ష్యంమాట: నేను ఆ సమయంలో జనరల్ కాలిన్సురోడ్డులో లేనని వడివేలు అంటున్నాడు. అరెస్టు అయిన రోజునే రాజగోపాల్, రామలింగం, రాజరత్నంలతో ఆనాడు ఈదయం తిరిగానని, నాగేశ్వర అయ్యరును చూశానని, చెబుతున్నాడు. చాకలిపేటలో ఉండే రాజరత్నాన్ని, గంగిరెడ్డి రోడ్డులో ఉండే రామలింగాన్ని, పరకువాకలో ఉండే చామాదరం నాయుణ్ణి, ఎగ్మూరులో ఉండే నాగేశ్వర అయ్యరునీ, అరెస్టుకు పూర్వమే ఆకట్టుకున్నాడనటం, ఈ వ్యూహం అంతా పన్నాడనటంన్యాయమా? అకారణంగా 27 రోజులు జెయిల్లో పడేసి, ఉదయం పూట వడివేలులో లేమని చెప్పవలసిందని తమను బాధించినట్లు రామలింగం, రాజరత్నంలు చెప్పలేదా? ఆ మర్నాడే కమిషనరుకు దరఖాస్తు పేసుకోలేదా? రాత్రి పనిచేసే ఉదయమే వెళ్లినట్లు హిందూ ఆఫీసులైను కీపరుచెప్పలేదా? పిల్లలను బళ్లోకి పంపే వేళ కులపెద్దలు ముగ్గురూ వచ్చానని జనకిఅమ్మాళ్ చెప్పలేదా? ఇదంతా అబద్ధమనీ, ఈ కోర్టు కోసమే సృష్టించిందనీ అంటే కేశవమీనన్ వెళ్ళి విచారించినప్పుడే ఈ సంగతి తెల్సింది కదా?.

మూడు ముక్కల్లో

ఇక ప్రాసిక్యూషను సాక్ష్యం మూడు ముక్కల్లో చెబుతా. జయానందం ఎగరేసిన గాలిసుడులు, కమలనాథన్ చేసిన 'మేకప్' ముస్తుకృష్ణనాయుడు పోల్డరింగ్ తప్పితే వేరే సాక్ష్యంలేదు. జయానందం కమలనాథన్. సాక్ష్యం తప్పుతాళంలో పడింది. వడివేలు వాల్టాక్సు థియేటరు గుమ్మంలో నుంచున్నాడని కమలనాథన్ అంటే ఎదురుగుండా హోటలుదగ్గిర నుంచున్నాడని జయానందం అన్నాడు. క్రితంరోజు సాయంత్రం కోళ్లమార్కెటు దగ్గర వడివేలును, శీనన్, నాగలింగం రాజబాదర్ కమలనాథన్‌లతో చూశానని జయానందం అంటే అది అబద్ధమని కమలనాథన్ అన్నాడు. జయానందం క్రిందికోర్టులో చెప్పింది పోలీసుల హింస ఫలితమే. కమలనాథన్ చెప్పింది ఒక్క కమలనాథనే బలపరచుకోవాలి తప్ప ఇంకొకడు అతను చెప్పింది నిజమని చెప్పినవాడు లేడు. చొంగ పైకిట్లు కొని, అమ్మకం చేసుకుంటున్న ముస్తు కృష్ణనాయుడిపై కేసు పెట్టడం, మానేసి 'నేను ఎరుగుదునా'నీ అతనిచేత పలికించారు. అసలు వడివేలు ఎవరో తనకు తెలిసినట్లు పరిణామైన ఋజువేమీ చెప్పలేదు. పాలవాళ్లయినా వడివేలును చూశానని చెప్పలేను.

కీ॥ శే॥ దాసా గోపాలయ్యగారు

హిందూపురం, ఏప్రిల్ 21: హిందూపురంలోని సత్రకులు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ దాసా గోపాలయ్యగారు నిన్న తమ స్వగృహములో కాలం చేశారు.

అజీర్తువల్ల మృతి

కడప, ఏప్రిల్ 21: రాజాపేటలో హైస్కూలులో 35 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్న బంట్రోతు త్రిపాఠీనాథి నాగన్న, అజీర్తుతో పడి, గాయాలవల్ల మరణించాడు. హైస్కూలుకు ఒక పూట సెలవిచ్చారు.

స్విస్ పర్వతాలలో

...ప్రశాంతముగవున్నది. ఆలోయల్లో చిన్నపట్టణాలు ప్రపంచ ప్రసిద్ధిచెందిన గడియారాలను తయారుచేస్తూనేవున్నవి. వెస్టెండ్ వాడల్ను సప్లయిలు రవాణాకు సిద్ధంగా వున్నవి.

అయితే ప్రస్తుతం మాత్రం యుద్ధవాహిని వడితగ్గి, పరిసరభూములలో పారుతున్నది. కొన్ని దేశాలు విముక్తిపొందినవి. ఇతర దేశాల విషయంలో రవాణా యిబ్బందులు వ్యాపారము యింకను స్థంభించియే వున్నవి.

మామూలు పరిస్థితులు చేకూరేవరకు, మీ అభిమాన సరుకుల డెలివరీలు నమ్మకంలేదు. ప్రస్తుతం మావద్దవున్న స్టాకు అందరికి సరిపోవు.

సప్లయిలు వృద్ధిచేయటానికి మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. ప్రస్తుతం మాత్రం సరుకు తక్కువగావుంది. అవి వార్యమైన పరిస్థితులవల్ల యీ యిబ్బంది యేర్పడియున్నదని మా కొతాదారులు గ్రహింపగలరని మా నమ్మకము.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి, కలకత్తా.

WEST END WATCH Co
BOMBAY. CALCUTTA

Makers of Quality Watches for over 75 Years.

బలహీనతకు
బాధ్యత లేక శరీరము నీరసించినప్పుడు
మకరధ్వజ
అద్భుతముగా పనిచేయును
7 మోతాదులు రు 1/- తులము రు 24/-లు
సిద్ధమకరధ్వజ
బలమును హెచ్చించును
7 మోతాదులు రు 3/-లు తులము రు 80/-లు
Kaviraj N. N. Sen & Co Ld.
18/1, Lower Chitpur Road, Calcutta.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అని రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసును, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న ఫన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లికండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతకళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకౌర్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వక్క ఫలమును వ్రాసి కేవలం ఒక్క రూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోనగ్గును. ఒక్కసారి పరీక్షకలవనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-20)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

కోహినూరు ఆభరణములు



కోహినూరు ఆభరణములు 14-వ క్యారట్టు రోల్డుగోల్డుతో తయారుచేయబడి యిప్పటికి 20 సంవత్సరముల నుంచి హిందూదేశమందంతటను ప్రఖ్యాతిగాంచిన విషయము అందరికి తెలిసినదే. రంగు, మెరుపు గ్యారంటీ యందు మా ఆభరణములు శాశ్వతముగా బంగారు ఆభరణముల మాదిరిగా ఉంటాయను. దేశమందంతటను అన్ని షాపులలో కొరుకును. వ్యాపారమునకు కావలసినవారు యీ దిగువ అడ్రసుకు వ్రాసి తెలుసుకొనుడు.

కోహినూరు రోల్డుగోల్డు కంపెనీ,
చిలకలపూడి.

స్థాపితము 1905



ఎమ్. హబీబ్ సేఠ్ & సన్సు, పి. టి. మద్రాసు

27-4-45 శుక్రవారం నుండి

గొప్ప ప్రారంభము.

స్టార్ - మద్రాసు.

రోజూ 2 ఆటలు. సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు.

శని ఆదివారాలు మ॥ 3-15 గంటలకు మ్యాటినీలు.

రాగిణి,
నజాం,
గ్యాని,
కళావతి
నటించిన

ప్రధాన పిక్చర్సు వారి

దాసి

మృదుమధురమైన పాటలు, నయనానందకరమగు నృత్యములు, మనోరంజకమైన హాస్యములతో కూడిన చిత్రము.

మొదటినుండి చివరవరకు మిమ్ములను తన్మయమొందించు చిత్రము.

సంగీతమయ హాస్యచిత్రములో ఆమె వస్తున్నది.

ఎవరు? బేగం ప్యారా

మిస్ 1945

పడుచుదనము — అందము — ప్రతిభ.

ప్రభాత్ పిక్చర్

"చాంద్"

ప్రభాత్ చిత్ర
PRABHAT

సహాయ తారలు:

ప్రేం అదిబ్, బాలకిరాం, సితారా, సప్రూ

18-4-45 తేదీన బెజవాడ మారుతీసినిమాలో గొప్ప ప్రారంభము.

ఇపుడు మద్రాసు - ప్రభాత్‌లో 7-వ వారం

జయప్రదంగా ప్రదర్శింపబడుతున్నది.

27-4-45 శుక్రవారం నుండి 3-వ వారము.

సాగర్ మద్రాసు

శుక్ర, శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు.

ఇతరరోజుల్లో 2 ఆటలు సా॥ 6-15, రా॥ 9-30 గం॥లకు.

జె జేలు:

కథ - తారాగణం - పాటలు - హాస్యము - నాటకము అన్నిటికీగూడ ఫిలింస్థాన్ వారికి జె జేలు.

చల్-చల్-రె-నౌజవాన్

తారాగణము:

అశోక్‌కుమార్, నాసీం, వి. హెచ్. దేశాయ్, జగదీశ్ మొదలయినవారు.

ప్రజలచేతను, పత్రికలచేతను కొనియాడబడిన మహోజ్వలచిత్రం.

బెంగుళూరు - సాగర్‌లో

27—4—45 శుక్రవారంనుండి 4-వ వారము.

"గనోక్వెల్"

అన్నిరకాలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకంటె మంచిది. అన్నిచోట్ల దొరకును.

ఈశ్వర ఫార్మసీ, సబ్ ఆఫీసు, రాజమండ్రి.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

మదరాసు బెంగుళూరుమధ్య రైలు సర్వీసుకుతోడుగా, రోడు సర్వీసుగూడ జతపరిచినందున, ఈరెండుస్టేషనులమధ్య పార్శెల్సు రవాణాకు విధించిన ప్రతిబంధకము లన్నియు రద్దుచేయబడినవి. పార్శెల్సు ఆపరు చేసినమాదిరిగా రవాణాకు అంగీకరింపబడును.

మద్రాసు, 27—4—45.

టి. స్టీఫెన్‌సన్,
చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Pattrika Press No. 7. Thambu Chetty Street, G. T. Madras



"హాయిగ పాడెద ప్రాణేశా, నాతీయని జీవిత ఆశా" అంటూ 'మాయామచ్ఛీంద్రుడు' గౌరినాథశాస్త్రికి, తన గానమాధుర్యాన్ని చవిమాపుతున్నది 'రాణి కిలోత్తల' కన్నాంబ. (స్టార్ కంబైన్స్‌వారి 'మాయామచ్ఛీంద్ర'లో ఒక దృశ్యం.)

'మాయామచ్ఛీంద్ర' షూటింగు ముగింపు

ఫేమస్ సినీ-స్టార్ కంబైన్స్ వారు జాయింటుగా తీసిన 'మాయామచ్ఛీంద్ర' ఫిలిం షూటింగు పూర్తి అయినది. ఈఫిలింలో క్రీయుసులు జంధ్యాల గౌరినాథశాస్త్రి, అద్దంకి శ్రీరామమూర్తి, శ్రీఘంటులు కన్నాంబ, మాలతి ప్రధాన భూమికలను గడించారు. ధర్మకుడు: శ్రీ పి. పుల్లయ్య. రచన: శ్రీ ఊటుకూరి సత్యనారాయణ. సంగీతం: శ్రీ ఛీమవరపు నరసింహారావు. ఈఫిలిం మే 25 న తెలుగుదేశం నాలుగు మూలలా విడుదల ఔతుందని తెలుస్తోంది.

'యోగివేమన' ప్రారంభోత్సవం

బుధవారం ఉదయం 8,30 గంటలకు వాహినీవారి 'యోగి వేమన' ఫిలిం ప్రారంభోత్సవం జరిగింది. ఫిలిం వ్యాపారస్తులూ, డైరెక్టర్లూ, తారలూ పత్రికా ప్రతినిధులూ పలువురు ఉత్సవంలో పాల్గొన్నారు. వాహినీ 'కవి' సముద్రాల, ఫిల్మిసిటీ ఫీఫ్ దాస్ ప్రతినిధులను ఆహ్వానించి, చందన, ఫల, పుష్ప తాంబూలాలతో సత్కరించారు.

లక్ష్మీ, సరస్వతీ, శ్రీరామ పట్టాభిషేకం పటాలకు బ్రాహ్మణులు వేదోక్తంగా పూజలు సలిపినపిదప వాహిని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ మూలా నారాయణస్వామిగారు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ఫిలింలో వేమూరి నాగయ్య, సుదిగుండ లింగమూర్తి, రాజంరెడ్డి రామిరెడ్డి ఎం. బి. రాజమ్మ, క్షత్రియ పార్వతీబాయి తదితర వాహినీ నటీనట బృందం పాల్గొంటూరు. దర్శకుడు శ్రీ కె. వి. రెడ్డి బి. ఎస్. సి.

డైరెక్టర్ వి. ఎస్. రెడ్డిగారు తమ కంపెనీవారి ఆహ్వానాన్ని మన్నించి ఉత్సవానికి హాజరైనవారికి కృతజ్ఞతలు తెలుపుతూ, 'భక్త పోతన' కంటే ఈ ఫిలింను ఇంకా బాగా తీయాలనీ తమ ఉద్దేశమనీ, కనీసం 'పోతన' ప్రమాణంలో నైనా, తీయగలమని మనవి చేశారు.

డాక్యుమెంటరీ ఫిలింల నిర్మాణం

విద్యాధిక యువకులకు శిక్షణ

ఇన్ఫర్మేషన్ ఫిలిం వారి ఏర్పాటు

మన దేశంలో డాక్యుమెంటరీ ఫిలింల నిర్మాణంలో విద్యా సంపన్నులైన యువకులకు శిక్షణ ఇవ్వడానికి ఇన్ఫర్మేషన్ ఫిలిం వారు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిలిం నిర్మాణానికి సంబంధించిన వివిధ శాఖలలో ఒక సంవత్సరం శిక్షణనిస్తారు. దేశంలో అన్ని ప్రాంతాలవారినీ చేర్చుకొంటారు. శిక్షణకాలంలో మాసానికి 100 రూపాయలిస్తారు. శిక్షణ పూర్తియైన తర్వాత సమర్థులుగా ఎంచినవారిని ఇ. పి. సంస్థలోనే చేర్చుకొంటారు.

లండన్‌లో 'పజోసీ' ఫిలిం ప్రదర్శనం

మజ్లిస్ మజ్లిస్‌వారి ఆధ్వర్యాన మొన్న 26 వ తేదీన లండన్ ఈస్టెండ్ ప్రాంతంలోని బ్రిక్ లేనులోని మేఫ్లియర్ సినిమాహాలులో ప్రభాత్‌వారి 'పజోసీ' ఫిలిం ప్రదర్శింపబడింది. గమనము 5 వందలమంది భారతీయ కార్మికులు ఫిలింను సందర్శించారు.

కేంద్రశాలలోని భారతీయుల సౌకర్యార్థం ఈ ఫిలింను రేపు ఆదివారంనాడు అక్కడి ఓడియన్ సినిమాలోకూడా ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనాలు బ్రిటిష్ ఫిలిం సూన్నట్ రాంకో, ఎన్సా పార్టీవారల తోడ్పాటుతో జరుగుచున్నవి.

నగరంలో సినిమాలు

'దాసి'

ప్రధాన్ పిక్చర్స్‌వారి 'దాసి' అనే ఫిలిం నిన్నటినుంచీ స్టార్ టాకీస్ లో ప్రదర్శిస్తున్నారు. ఈచిత్రంలో ప్రధాన ఆకర్షణ రాగిణి అనే కొత్త తార. ఈమె కాక నజాం, గ్యాని, కళావతి కూడా నటించారు. డైరెక్టరు హిరేన్ బోస్.

'ముజ్రిమ్'

లీలా దేశాయ్, మోతీలాల్ నాయికా నాయకులుగా నటించిన 'ముజ్రిమ్' అనే ఫిలిం నిన్నటినుంచీ సెలెక్ట్‌లో ప్రదర్శితమౌతున్నది. నిర్మాతలు విష్ణు సినిటోన్ వారు డైరెక్టరు నితిన్ బోస్.

సాగర్—"చల్-చల్ రేనవజవాన్" (అశోకకుమార్, నసీమ్)

వెల్లింగ్టన్—"మహారథి కర్ణ"

గెయిటీ—"బాలనాగమ్మ"

పారగన్—"మహామాయ"

ప్రభాత్—"చాంద్"

బ్రాడ్వే—"హరిదాస్"

క్రౌన్—"శాలివాహన్"

కినిమా సెంట్రల్—"కవి"

ఇంగ్లీష్ ఫిలింలు

Casino—'Tarzan Finds aSon'
Minerva—'Son of Montecristo'
New Elphinstone — 'Experiment Perilous'
New Globe-'Ministry of Fear'
Roxy—'Cross Roads'

మదరాసు రేడియో

ఏప్రిల్ 29 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 పి. వైద్యనాథన్. ఉ॥ 9-0 "భక్తి" రికార్డులు. మ॥ 1-0; రా॥ 8-0 వి. ఆర్. చంద్ర. మ॥ 2-30 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. మ॥ 3-0 వి. వరదరాజ అయ్యంగార్. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-45 జి. సుబ్రహ్మణ్య దేవర (ఫిడేలు) సా॥7-25 శ్రోతలపరిచయం. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2.5; సా॥ 7-30 తెలుగులో వార్తలు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 కే. యల్. రంగదాస్ (మురళి) సా॥ 6-0; రా॥ 8-45 యన్. కిట్టమ్మాళ్. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 27:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవస్సు డిలో ఆకేసు వెం 55-0-0 వేరుసెనగ మామె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి వెక్కురకం స్టాకు లేదు ఎక్సు పెల్లర్ (సేల్స్ టాక్సుతోసహా) రు 145-0-0 పెంకాయమామె 38 పౌనుగల డబ్బా 1-కి 19-4-9 కొబ్బరి కాయలు (పిలోసరకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0-105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది 195-0-0. దక్కెర: కాన్పూరు 52-6-9 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (రిల్లిరధర) 51-12-0 పెట్టి బంగారు తులం 75-14-0. నీవెండి తులము 100-కి (రెడి) 134-4-0 తులం వెండి 1-కి 1-6-0.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0. 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం కాట్సిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, ఏప్రిల్ 26:

వేరుసెనగలు కొరొమాండల్ పస్సు — ఇండియా తూర్పుకోస్తా సరుకు టన్ను 1 కి నామకరం

నిన్నటిధర	నేటి ధర
పౌ. 30-15-0	పౌ. 30-15-0

డిలో పశ్చిమకోస్తా సరుకు టన్ను 1 కి నామకరం

పౌ. 30-15-0	పౌ. 30-15-0



అలెన్‌బరీస్ ఆముదము మిక్కిలి స్వచ్ఛమైనది. వెకటుగానుండదు. వాసన ఉండదు. మలబద్ధకమును పోగొట్టును. పెద్దలకు పిల్లలకు పనికివచ్చును.

తయారుచేయువారు:
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటుకాబడినది.)
క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా.

Allenburys CASTOR OIL

C05.i.39

27-4-45 శుక్రవారము ప్రారంభము

సెలెక్ట్సు, మద్రాసు.

రోజూ 2 ఆటలు సా॥ 6-15 రా॥ 9-30 గంటలకు.

శని ఆదివారాలు మ॥ 3 గంటలకు.

లీలాదేశాయ్
మోతీలాల్
నటించిన
విష్ణుసినిటోన్ వారి
సాంఘిక చిత్రము

ముజ్రిం

సహాయ తారలు:
యాకూబ్, జగదీశ్
సునలినీదేవి.

డైరెక్టర్: నితిన్ బోస్. నిజమైన ప్రేమకు తగిన సత్ఫలితము తుదకు యే విధముగా చేకూరునో యిచట విస్పష్టముగా ప్రదర్శింపబడినది.

డిస్ట్రిబ్యూషన్: అమర్ పిక్చర్సు - సుల్తాన్ పేట్, బెంగుళూరు.

శమనపరచు హస్తములు

రోగులకు ఉపశమనము కలిగించి రోగిమంచము వీలయింత క్లేశరహితంగా నుంచుహస్తములు పూజ్యమైనవి. మా ప్రొడక్టులతో వారి మహితోద్దేశ్యమునకు సంతోషపూర్వముగ దోహద మొసంగుదుము.

రబ్బరు గుడ్డ,
వేడినీటి సంచులు,
మంచు గడ్డ సంచులు,
గాలిపరుపులు - తలగడలు,
గాలిచుట్లు, కూమనలు,
సర్జికల్ చేతితొడుగులు,
సర్జికల్ అప్రన్ గుడ్డలు వగైరా.

COMARTS

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్.

కలకత్తా — నాగపూర్ — బొంబాయి.

ఓరిక్కే విజయోత్సవం

ఆందోళన కలిగించిన 1944 మే, జూన్ నెలలలోని వార్తలయందలి పేర్లు మీకు జ్ఞప్తియున్నవా? అవి—దిమాపూరు; కోహిమా; బిషన్‌పూరు; ఉఖ్రుల్....మనసైనికులు నిరుత్సాహమెరుగక జరిపిన పోరాటమునకు అభినందనలు. ఈనాడు పైపేర్ల స్థానములలో కొత్త పేర్లు కనిపిస్తున్నవి. అవి—పోర్ట్‌వైట్: కలేమ్యో; కలేవా; యూ; అక్యాబ్; స్వేబో .....దేశపటము చూస్తే దీని అర్థమేదో మీకు బోధపడగలదు. 80,000 చదరపు మైళ్లకుపైగా (బర్మాలో సుమారు మూడవవంతు) శత్రువుల నుంచి విముక్తి చెయ్యబడింది. అంతే కాదు. ఇంతవరకు జపానువారు లక్షకు పైగా సైనికులను నష్టపోయారు.

ఇటువంటి విజయసాధనకు తోడ్పడిన సైనికులు ఇండియాలో అన్ని ప్రాంతములనుంచి, అన్ని రాష్ట్రములనుంచి వచ్చి సైన్యములలో చేరినారు. వీరు అన్ని మతములకు, అన్ని కులములకు చెందినవారు. కేవలముటర్మితో, తీవ్రతరమగు పోరాటము జరిపి వారు ఈ విజయమును సాధించుటకు ఎంత కష్టపడియుందురో మనం ఊహించవలసినదేగాని వర్ణింపనలవికాదు. వారు జరిపిన పోరాటమువలన మనకు నిశ్చయముగా శాంతి భద్రతలు సమకూరినదని స్పష్టము. కాని, జపానుపూర్తిగా ఇక తిరిగి పైకి లేవకుండా చిత్తు అగు పర్యంతము దురాక్రమణ నుంచి ఇండియాకు క్షేమము లేదు. అందుచేత మన సుందరమగు మిత్ర సైనికుల ముష్టిదళబలపరచుదుము.

ఈ యుద్ధభూమిలో భారత సైనికులు వీర విహార మొనరించిరి. నాడగుయున్న భాగము శత్రువుల నుంచి విముక్తి చెయ్యబడిన ప్రదేశము.



నదిని దాటుటకు నీటిపై కేలగల అద్భుతమగు వంతెన. ఏ యుద్ధరంగములోనూ ఇంతటి పెద్దవంతెన నిర్మించబడలేదు. మిత్ర సైనికులు చిండ్విన్ నదిని దాటుటకు దానిని భారత సైనిక ఇంజినీర్లు నిర్మించిరి.

అంతిమ విజయ

మానవకు జోహార్లు

—భారత ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారి ప్రకటన—

AAA 101